# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 20, ఏప్రిల్ 2023 | 16 పేజీలు




2వ పేజీ...

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకళ్యాణంను

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 36

సహర్


ఉ॥ 04 : 29



## శ్రీలక్ష్మీనరసింహ స్వామి జయంతి ఉత్సవాల తేదీలు ఖరారు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** శ్రీలక్ష్మీనరిసంహాస్వామి వారి దేవస్థానం యాదగిరి గుట్ట శ్రీస్వామి వారి జయంతి ఉత్సవాల తేదీ ఖరారైంది. ఈ మేరకు దేవస్థాన కార్యనిర్వ హణాధి కారి ఎన్.గీత బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. 02.05.2023 (మంగళవారం) నుండి 04.05. 2023 (గురువారం) వరకు మూడు రోజులు అంగరంగ వైభవం గా జరగనున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా అనుబంధ ఆలయా లైన శ్రీపాత లక్ష్మినరసింహాస్వామి వారి దేవాలయం, పాతగుట్ట, శ్రీయోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయం, దబ్బగుంటపల్లిలలో జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

2 లో..



ఏర్పాట్లకు సమాయత్తమవుతున్న సిబ్బంది

వివరాలను వెల్లడించిన కార్యనిర్వహణాధికారి ఎన్.గీత



2లో...

## 8 ఏండ్లలో 16 సార్లు సాగర్ ఆయకట్టుకు సాగునీరు

**మంత్రి జగదీష్‌రెడ్డి**

సూర్యాపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: సాధించుకున్న తెలంగాణలో నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులకు 8 ఏండ్లలో 16 సార్లు నీటిని అందించుకొని చరిత్ర తిరగరాసినట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా 14 సార్లు ఆయకట్టుకు రైతులకు సాగు నీరు అందించిన ఘనత ఉండగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడ్డాక 16 సార్లు అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే అని అభివర్ణించారు. గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్‌పీ ఛైర్ పర్సన్ గుజ్జ దీపికా అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సమావేశంలో మంత్రి జగదీష్‌రెడ్డి, నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు



2లో...

## సీఎం దత్తత గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

## మహిళలకు ఆర్థిక.. భరోసా

ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన పథకం ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పోస్టల్ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు

### 'మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్'

ప్రభాతవార్త-నల్లగొండ

మహిళల్లో ఎక్కువగా చిన్న, మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు ఉంటారు. వీరి ఆలోచన విధానం ఎలా ఉంటుంది అంటే సంపాదించిన రూపాయిలో పిల్లల భవిష్యత్తుకోసం కొంత మొత్తాన్ని పొదుపు చేయాలని ఆలోచిస్తూ ఉంటారు. వారి ఆలోచన వారి పిల్లల భవిష్యత్తు కోసం మాత్రమే అందుకే మహిళలు ఎక్కువగా చిట్టీలు కట్టడం వంటివి పల్లె ప్రాంతాల్లో ఎక్కువగా చూస్తూ ఉంటాం. కానీ వీరికి ప్రభుత్వం అందించే పథకాల గురించి సరైన అవగాహన లేకపోవడంతో వాటిని ఉపయోగించుకోవడంలో గ్రామీణ ప్రాంత



2 లో..



## ఉపాధి హామీ పనులు ముమ్మరంగా చేపట్టాలి

**కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో పనులు ముమ్మరంగా చేపట్టాలని, పనుల ప్రగతిని మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తాతో కలిసి ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఏపిఓలతో సమావేశం నిర్వహించి

2 లో..

## శ్రీలక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాల తేదీలు ఖరారు

**(మొదటి పేజీ తరువాయి..)**

శ్రీస్వామి వారి ప్రధాన ఆలయమైన యాదగిరిగుట్టలో మే 02.2023న ఉదయం 9.30 గంటల నుండి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, ఋత్విక్‌వరణం, లక్షకుంకుమార్చన, తిరు వెంకటపతి, అలంకారం సేవ అదేవిధంగా సాయంత్రం 6 గంటల నుండి మృత్స్యంగ్రహణం, అంకురార్పణం, హవనం, గరుడవాహనం వరవాసుదేవ అలంకార సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 03.2023న ఉదయం 9.30 గంటల నుండి నిత్యమూలమంత్ర హవనములు, లక్షపుష్పార్చన, కాళీయ మర్దన అలంకార సేవ, సాయంత్రం 6 గంటల నుండి నృసింహ మూలమంత్ర హవనములు, హనుమద్వాహం, హనుమంత వాహనంపై శ్రీరామావతారం అలంకార సేవ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. మే 04.2023న ఉదయం 7 గంటల నుండి నృసింహ మూలమంత్ర హవనములు, ఉదయం 9 గంటల నుండి 9.30 గంటల వరకు మహాపూర్ణాహుతి, తదుపరి సహస్ర కలశాభిషేకము, సాయంత్రం 7 గంటల నుండి నృసింహ జయంతి, నృసింహ ఆవిర్భావం, మహానివేదన, తీర్థ ప్రసాదగోష్టి, ఉత్సవ సమాప్తి జరగనున్నట్లు తెలిపారు.

అదేవిధంగా అనుబంధ ఆలయమైన శ్రీపాత లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం, పాత గుట్టలో మే 02.2023న ఉదయం 9.30 గంటల నుండి విశ్వక్సేన పూజ, రక్షాబంధనం, లక్ష కుంకుమార్చన, సాయంత్రం 6 గంటల నుండి మృత్స్యంగ్రహణం, అంకురార్పణం, హవనం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మే 03,2023న విశేష స్నపనం, నిత్యహవనం, నృసింహమూలమంత్ర హవనం, లక్షపుష్పార్చన, సాయంత్రం 6గంటల నుండి నృసింహ మూలమంత్ర హవనము నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మే 04,2023న నిత్యహవనములు, పూర్ణాహుతి, అష్టోత్తర శతఘటాభిషేకం, సాయంత్రం 7 గంటలకు నృసింహ జయంతి, నృసింహ ఆవిర్భావము నివేదన, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మరో అనుబంధ ఆలయమైన శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం, దబ్బగుంటపల్లిలో మే 04,2023న ఉదయం 9 గంటలకు స్వస్తి వాచనము, విశ్వక్సేనపూజ, అభిషేకములు, 11.30 గంటల నుండి శ్రీస్వామి వారి కళ్యాణము, మహానివేదన, తీర్థ ప్రసాద వినియోగం , ఆశీర్వచనము నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఈ ఉత్సవాల నేపథ్యంలో 02.05.2023 నుండి 04.05.2023వ తేదీ వరకు భక్తులచే జరిపించు శ్రీసుదర్శన నారసింహ హోమం, నిత్య/శాశ్వత కళ్యాణం నిత్య/శాశ్వత బ్రహ్మోత్సవములు రద్దు చేయడం జరిగిందని కావున భక్తులు గమనించాల్సిందిగా కార్యనిర్వహణాధికారి ఎన్.గీత సూచించారు.

## మహిళలకు ఆర్థిక భరోసా

**(మొదటి పేజీ తరువాయి..)**

మహిళలు వెనుకబాటులో ఉంటారు. అలాంటివారి కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో మహిళల కోసం ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టింది. చిన్నమొత్తాల పొదుపు పథకంలో మహిళలకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఆలోచనతో కేంద్రం 'మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ తీసుకొచ్చింది. ఈనెల 1న ప్రారంభమైన ఈపథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పోస్టల్ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

**ప్రతి మూడునెలలకోసారి వడ్డీ కలుపుతారు..**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 733 పోస్టాఫీసులున్నాయి. అందులో నల్లగొండ, మిర్యాలగూడ, భువనగిరి, సూర్యాపేటలలో మూడు ప్రధాన తపాల కార్యాలయాలు, 61 సబ్ పోస్టాఫీసులు, 669 బ్రాంచ్ పోస్టాఫీసులున్నాయి. వీటన్నింటిలో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఖాతా తెరవచ్చు. 18ఏళ్ల నిండినవారైతే తమ పేరుతో, బాలికలకు సంరక్షకులు ఖాతా తీయొచ్చు. కనిష్టంగా రూ.వెయ్యితో ప్రారంభించి రూ.2లక్షల వరకు జమ చేయొచ్చు. రెండేళ్ల కాలపరిమితి తర్వాత 7.5శాతం వడ్డీతో కలిపి నగదు అందిస్తారు. ప్రతి మూడునెలలోకోసారి వడ్డీ కలుపుతారు. అంటే మహిళ ఈ పథకంలో రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేసినట్లయితే సంవత్సరానికి రూ.15వేలు వరకు వడ్డీ లభిస్తుంది. బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలతో పోలిస్తే ఈమహిళా సమ్మాన్ సేవింగ్ పథఖం వడ్డీ రేటు ఎక్కువగా ఉండటం విశేషం.

**నగదు విత్ డ్రా..**

ఖాతా ప్రారంభించిన సంవత్సరం తర్వాత 40శాతం వరకు నగదు ఉపసంహరణ చేసుకునే సౌకర్యం ఉంది. ఖాతాదారు మరణించినప్పుడు లేదా ఇతర వ్యాధులతో బాధపడుతుంటే ఖాతా మూసివేసుకునే వెసులుబాటు కల్పించారు. దీనికి 7.5శాతం వడ్డీతో నగదు చెల్లిస్తారు. ఖాతా తెరిచిన నాటి నుంచి ఆరునెలల తర్వాత ఏ రోజైనా రద్దు చేసుకోవచ్చు. అప్పటివరకు ఖాతాలో జమచేసిన నగదుకు చెల్లించే వడ్డీరేటులో 2శాతం తక్కువగా లెక్కించి ఇస్తారు.

**రెండేళ్లపాటే అమలులో పథకం..**

ఈపథకం రెండేళ్లపాటు అంటే 2025మార్చి వరకు అందుబాటులో ఉంటుంది. ఈలోగా పథకంలో చేరి మహిళలు లబ్ధి పొందవచ్చు. దేశంలోని మహిళలు, బాలికలు ఈ పథకంలో చేరి రెండు లక్షల రూపాయల వరకు డిపాజిట్ చేసి దానిపై ఎక్కువ వడ్డీ పొందవచ్చు.

**ఈ ఖాతాను ఎవరు తెరవొచ్చు..?**

మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాను మహిళలు స్వయంగాగానీ, మైనర్ బాలిక తరపున సంరక్షురాలిగా ఖాతాను తెరవచ్చు. ఒకరిపేరున ఒక ఖాతా మాత్రమే తెరవబడుతుంది.

**అవగాహన కల్పిస్తున్నాం..**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై అవగాహన కల్పిస్తున్నామని పోస్టల్ అధికారులు చెబుతున్నారు. మహిళలు, బాలికలు ఆర్థికంగా ఎదగడానికి తీసుకొచ్చిన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఉపాధి హామీ పనులు ముమ్మరంగా చేపట్టాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

మండలాలలో ఉపాధి హామీ లేబర్ మొబిలైజేషన్, కంపోస్టు తయారీ, వైకుంఠధామం నిర్మాణ పనులు, తెలంగాణ క్రీడా ప్రగతి ప్రాంగణాలు పల్లెప్రకృతి వనంలు, బృహత్ పల్లె ప్రకృతి వనంలు ఏర్పాటు, నర్సరీలు తదితర అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా కూలీలకు పనులు కల్పించి పనులు విస్తృత స్థాయిలో ఉధృతం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కూలీలకు సంబంధించిన సమగ్ర వివరాల జాబితా ప్రతి గ్రామ పంచాయితీలో సిద్ధంగా ఉంచాలని ఆయన తెలిపారు. అదేవిధంగా గతంలో ఉపాధి పనులలో పాల్గొని ప్రస్తుతం పని మానేసిన వారి జాబితా రూపొందించి వారు పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అంతేకాక నూతనంగా పనులు కల్పించాలని కోరిన వారి జాబితా తయారుచేసి వారిని పనికి హాజరయ్యేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు.ఉపాధి హామీ పథకంలో లేబర్ మొబిలైజేషన్,పనుల గుర్తింపు, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్, మస్టర్ మానిటరింగ్, పేమెంట్స్‌వంటివి అధికారులు టార్గెట్ పెట్టుకొని పని చేయాలని ఆయన తెలిపారు. అంతేగాని వాస్తవంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు మీరు పంపే నివేదికలను పొంతనలేదని ఆయన అన్నారు. పది మందిని యూనిట్‌గా తీసుకొని వారికి గుర్తించిన పనికి సంబంధించిన మార్కింగ్ చేసి గిట్టుబాటు కూలి అధికంగా కల్పించేలా పనులు జరగాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాబోయే వారం రోజుల్లో ఉపాధి హామీ పనుల ప్రగతిని ఇంకా మెరుగుపరచాలని అధికారులను కోరారు. సోషల్ ఆడిటింగ్‌కు డిఆర్‌డిఓ మాత్రమే వెళ్ళాలని ఆయన సూచించారు. నేరేడుగొమ్ము, త్రిపురారం మండలాలలో స్వయంగా పర్యటించి పనులను పర్యవేక్షిస్తానని ఆయన అధికారులకు తెలిపారు. సెగ్రిగేషన్ షెడ్లు, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాల పనులు పూర్తి కావాలని ఆయన అధికారులను కోరారు. అదేవిధంగా ఇప్పటి వరకు నూటికి నూరు శాతం పూర్తి అయిన సెగ్రిగేషన్ షెడ్లు, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాల వివరాలు ఎక్కడైనా భూ సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తేవాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండల స్థాయి ఎంపిడిఓలు తహాశీల్దార్‌లతో సమన్వయం చేసుకొని పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అదేవిధంగా ఇప్పటి వరకు నూటికి నూరు శాతం పూర్తి అయిన సెగ్రిగేషన్ షెడ్లు, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాల వివరాలు ఫోటోలతో సహా నివేదికలను సంబంధిత అధికారులను వెంటనే సమర్పించాలని ఆయన ఆదేశించారు. సెగ్రిగేషన్ షెడ్‌లతో కంపోస్టు తయారీ చేయాలని, పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, వైకుంఠదామాలను కూడా వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు.

నర్సరీలలో జూన్ వరకు మొక్కలు ఎపుగా ఎదిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రాబోయే సీజన్‌వరకు మొక్కలను సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలను అధికారులు ఎప్పటికప్పుడు సందర్శించాలని ఆయన కోరారు. గ్రామాలలో దీర్ఘకాలికంగా పెండింగ్ పనులు ఉన్నందున అధికారులను మందలించారు. ఇక నుంచి ఏ పనులు పెండింగ్‌లో ఉండరాదని అందుకోసం అధికారుల బృందం తనతో పాటు నియోజకవర్గాల చొప్పున తనిఖీ చేస్తామని ఆయన తెలిపారు. అందులో భాగంగా స్వయంగా నేను నకిరేకల్ నియోజకవర్గం స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ నాగార్జునసాగర్, జిల్లా పరిషత్ సీఈఓ మునుగోడు, డిఆర్‌డిఓ నల్లగొండ, డిపిఓ మిర్యాలగూడ, ఏపిడి దేవరకొండ నియోజకవర్గాలలో పర్యటించి అన్ని అభివృద్ధి పనులను తనిఖీ చేస్తారని ఆయన తెలిపారు. సమావేశానికి హాజరైన ఎంపిడివోలను మండలాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై పలు ప్రశ్నలు సంబంధించి పలు విషయాలను పనుల ప్రగతిని వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూగుప్తా, డిఆర్‌డిఓ కాళిందిని, జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**(మొదటి పేజీ తరువాయి..)**

అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వంద లాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కా ర్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 8 ఎండ్లలో 16 సార్లు సాగర్ ఆయకట్టుకు సాగు నీరు

**(మొదటి పేజీ తరువాయి..)**

బడుగుల లింగయ్యయాదవ్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, హుజూర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుండి ఆంధ్రకు నీటిని తరలిస్తున్న పట్టించుకునే వారే లేరని తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక ప్రభుత్వం నాగార్జున సాగర్ నీటిని ఆంధ్రకు తరలించకుండా నిలవరించడంతో సూర్యాపేట జిల్లాలో ప్రస్తుతం ఆయకట్టు 6 లక్షల ఎకరాలకు చేరిందని అన్నారు.

## సీఎం దత్తత గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా హెల్త్ సబ్ సంటర్, మూడు అంగన్వాడీ కేంద్ర భవనా లు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల భవన నిర్మాణాలు ప్రారంభించుటకు సన్నాహక కార్యక్రమాలను యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ దీప క్ తివారి పర్యవేక్షణలో చేపట్టారు. హెల్త్ సబ్ సెంటర్, ఒక అంగన్వాడీ కేంద్రమును కొండాపూర్ రోడ్డులో గల గతంలో తొలగించిన హాస్టల్ స్థలంలో నిర్మాణం చేపట్టుటకు నిర్ణయించారు. ఇందుకుగాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను పరిశీలించి అదే స్థలంలో నూతన భవన నిర్మాణాలను, రెండు అంగన్వాడీ కేంద్ర భవనమును నిర్మించుటకు అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. ఈ పనులను కేంద్ర భవనమును నిర్మించుటకు అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. ఈ పనులను టిఎస్‌డబ్ల్యూఈ ఐడీసీ, డిఈ శివకు మార్‌ను పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామపరిధిలో గల రామ్‌శెట్టిలో గతంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీ లించి, అదే స్థలంలో నూతన భవనం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో డిపిఓ సునంద, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల స్పెషల్ ఆఫీ సర్ జినుకల శ్యామ్‌సుందర్, డిఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు, డిప్యూటీ డిఎం హెచ్ఓ శిల్పిని, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, డిఈ గిరిధర్, టీఎస్ డబ్ల్యూ ఈఐడీసీ డీ ఈ శివకుమార్, సెక్టోరల్ ఆఫీసర్ అండాలు, ఎంపీపీ భుక్యా సుశీల రవీందర్ నాయక్, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీ టీసీ నవీన్‌కుమార్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు సుధీర్‌రెడ్డి, ఏఈ తులసి కృష్ణ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి


### మిల్లర్లను ఆదేశించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**వేములపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

ఐకెపి పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ఎగుమతిచేసిన ధాన్యాన్ని మిల్లర్లు ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని, ఇబ్బందులకు గురిచేస్తే మిల్లులను సీజ్ చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు హెచ్చరించారు. బుధవారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం సమీ పంలోని కామధేను కనకమహాలక్ష్మీ రైసు మిల్లులతో పాటు ఐకెపి కేంద్రాన్ని డిఎస్ఓ వెంకటేశ్వర్లుతో కలిసి తనిఖీ చేసి మిల్లుల వద్ద ఆగి ఉన్న లారీలను పరిశీలించారు. ఈసందర్భంగా రైసుమిల్లు వద్ద మిల్లర్లతో సమావేశం నిర్వహించి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని రైతులు తీసుకురావాలని సూచించారు. ధాన్యం 17 శాతంలోపు తేమ శాతం ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే మిల్లర్లు తీసుకుంటారని వాటిని మిల్లింగ్ చేయడం వల్ల తిరిగి పేదలకు పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. రైతులు ధాన్యం నాణ్యత విషయంలో నిబంధనలు పాటించాలని సూచించారు. ధా న్యం అమ్మిన వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్; కార్యదర్శి బొగవెల్లి వెంకటరమణ చౌదరి, సివిల్ సప్లై డిటి రామకృష్ణారెడ్డి, ఆర్ఐ సురేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుని కుటుంబానికి చెక్కు అందజేత

*ఆలేరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*



ఆలేరు మండల కేంద్రంలో టంగుటూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు దూసరి శ్రీనివాస్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి కిందపడి మృతి చెందగా వారి కుటుంబానికి బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి యాదగిరి, కేజీ కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి జయరాములు బుధవారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి కిందపడి గాయపడి కార్మికుడికి 15 వేలు, మృతి చెందిన కార్మికులకు 25 వేలు రాష్ట్ర టాడి కార్పొరేషన్ మంజూరు అవుతున్నాయి. మృతి చెందిన గీత కార్మికులకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీ కేస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూపాటి వెంకటేష్, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ మొరిగాడి రమేస్, ఆలేరు మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి, కార్యదర్శి మిట్ట శంకరయ్య, నాయకులు తండ యాదగిరి, గణేష్ తదితరులున్నారు.

## భారత రాజ్యాంగానికి తూట్లుపొడుస్తున్న బీజేపీ ప్రభుత్వం

**నెమ్మాది వెంకటేశ్వర్లు**

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ఆరోపించారు. కేవీపీఎస్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మనువాదాన్ని మట్టు పెడదాం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ఈ నెల 16న సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభమైన జిల్లా జీపు ప్రచార జాతా పెన్‌పహాడ్ మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా మండల మాసారం గ్రామంలో ఎస్సీ కాలనీలో నిర్వహించిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని మోడీ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఆ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. మనువాదాన్ని మట్టుబెట్టే రాజ్యాంగ రక్షణ కోసం జరిగే పోరాటాలలో అన్ని వర్గాల ప్రజలు బాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ యాత్ర విజయవంతానికై సీఐటీయు సంపూర్ణ మద్దతును సంఘీబావాన్ని తెలియజేస్తున్నామన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని చైర్మన్‌కు వినతి

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మేఘ్యా తండా గ్రామంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామపంచాయితీ పాలకవర్గం, గ్రామస్తులు, బుధవారం చీదెళ్ల పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ భూక్య సైదా మాట్లాడుతూ గత సంవత్సరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తండాలో నిర్వహించడం వలన తండా రైతులకు మేలు జరిగిందని ఈ సంవత్సరంలో తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయ్యకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రైతుల శ్రేయస్సు కోసం పీఏసీఎస్ ఆద్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆంగోతు సైదా, భూక్య రాజు, ఆంగోతు నర్సింగ్, లకావత్ దస్రునాయక్, ఆంగోతు శ్రీరాములు, కురువ, సదా, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు

*కోదాడ రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడిబండ రైతు వేదికలో ఆయిల్‌ఫామ్ సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయిల్ ఫామ్ సాగులో మెళకువలు, సాగు వలన కలిగే లాభాలు రైతులకు వివరించారు. భారతదేశంలో వాడుతున్న వంట నూనెలలో ఎక్కువ శాతం ఫామ్ ఆయిల్‌ను వాడడం జరుగుతుందని, సంవత్సరానికి రూ. 70 వేల కోట్ల ఆయిల్‌ను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ముందు ఆలోచనతో ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్‌ఫామ్ సాగు విస్తరణకు నిర్ణయం తీసుకున్నారని, ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్‌ఫామ్ సాగు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయిల్‌ఫామ్ తోటలను పెంచడానికి రెండు ఎకరాలు వరి పండించే రైతులందరూ ఆరు ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగు చేయవచ్చన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో చీడ పీడల బెడద, వర్షాలు, కోతులు, అడవి పందులు, గాలి వానలతో పంటకు ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, హార్టికల్చర్ జిల్లా అధికారి శ్రీధర్, ఎడిఎ వాసు, సర్పంచ్‌లు శెట్టి సురేష్‌నాయుడు, పాముల మస్తాన్, లచ్చిరెడ్డి, అలివేలు మంగమ్మ, అమరబోయిన శ్రీనివాస్ యాదవ్, ఏవో రజిని, వ్యవసాయాధికారులు, బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో త్రివేణి కళాశాల ముందంజ

*కోదాడ రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో మంగళవారం విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో పట్టణానికి చెందిన త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యధిక జీపీఏ సాధించి అగ్రస్థానంలో నిలిచినట్లు విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం త్రివేణి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులు ధనిషా ఉజ్మ 9.68, గుంటూరు వివేక్ 9.44, మండవ అర్చిత 9.36, సుమయా ఆఫ్రిన్ 9.24, పి. మౌనిక 9.20, టి. మమత 9.04, ఝాన్సీలను బొకేలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తమ కళాశాలపై ఉన్న నమ్మకంతో చేరిన విద్యార్థులకు సముచిత స్థానం లభించినట్లు ఈ ఫలితాల ద్వారా నిరూపణ అయిందన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత శిఖరాలనధిరోహించి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కళాశాల పరిధిలో 65 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు పోటీ పరీక్షల్లో కూడా మంచి స్థానం సాధించేందుకు అధ్యాపక బృందం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ శివ శంకర్‌తో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్‌పీటీసీకి జూనియర్ పంచాయితీ కార్యదర్శుల వినతి

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులరైజేషన్ చెయ్యాలని కోరుతూ బుధవారం జెడ్‌పీటీసీ మామిడి అతిన అంజయ్యకు మండల కేంద్రంలో వారి రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమస్యను బుధవారం నిర్వహించనున్న జిల్లా పరిషత్ సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఏఓ కృష్ణ సందీప్, ఏపీఎం అజయ్‌నాయక్, సీఈఓ సోమ్లా నాయక్, జూనియర్ పంచాయియతీ కార్యదర్శుల మండల అద్యక్షులు డి. రమేష్, కార్యదర్శులు శివ, జానీ ఉపాధ్యక్షురాలు వై. దివ్యభారతి, మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు విజయ్, శ్రవణ్, సతీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూలమ్మ మృతి కుటుంబానికి తీరనిలోటు

*మోతె, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*

నూకల పూలమ్మ మృతి కుటుంబానికి తీరనిలోటని స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని కరక్కాయ గూడెం గ్రామశాఖ అధ్యక్షులు నూకల మధుసుదన్ రెడ్డి మాతృమూర్తి గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకుడు ఏలూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి, సొసైటీ చైర్మన్ ముప్పాని శ్రీదర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్, యూత్ అధ్యక్షులు జానీపాషా, సర్పంచ్‌లు రమేస్, బాబు నాయక్, నాయకులు పల్స మల్సూర్, మల్లి కార్జున్, సీతారాములు, నర్సిరెడ్డి, ఉపేందర్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలతోనే రైతులకు మేలు: ఎంపీపీ నెమ్మాది బిక్షం

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలతోనే రైతులకు మద్దతు ధర లభించి మేలు కలుగుతుందని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో చీదెళ్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి రైతుల సంక్షేమ కోసం రైతుబీమా, రైతుబంధు లాంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రబుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏఓ క్రిష్ణ సందీప్, ఏపీఎం అజయ్‌నాయక్, కోప్షన్ సబ్యులు రఫీ, ఆర్ఐ స్వప్న, సీఈఓ సోమ్లా, నాయకులు బొల్క బొబ్బయ్య, మోహన్‌రావు, సిబ్బంది లక్ష్మణ్, రవీందర్, హమాలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కార్యదర్శుల నిరసన

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలో పనిచేస్తున్న జూనియర్ కార్యదర్శులు బుధవారం నాడు నిరసన తెలిపారు. నాలుగు సంవత్సరాలు పూర్తయిన ప్పటికి సర్వీసు రూల్స్ ప్రకటించక పోవడంపై నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం గుర్తించి గ్రేడ్ ఏ సెక్రటరీగా గుర్తించి సాలరీలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, భీమ్‌జా, యాకుబ్‌రెడ్డి, సరళ, సరిత, మంగ, రాధిక, కిరణ్, నాగలక్ష్మి, ఉదయ్‌కుమార్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన బడితో పాఠశాలలకు మహర్దశ

**నడిగూడెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

మన ఊరు – మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కలుగుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలం లోని సిరిపురం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో రూ. 71 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మన ఊరు – మన బడి పనులతో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, ఎంపిటిసి జ్యోతి, సర్పంచ్‌ల ఫోరం



అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, ఎంఈవో సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు శౌరి, సుజాత, రమేష్, నాయకులు ఆంజనేయులు, చలపతి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసి ముఖ్యమంత్రి ఆకాంక్ష టిడిపితోనే సాధ్యం

**కోదాడ టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

బడుగు బలహీనవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత టిడిపికే దక్కుతుందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణ, నిజాయితీతో పనిచేసిన తనకు రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు గాను టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబునాయుడు సమర్థ నాయకత్వం మూలం గానే నేటి వరకు ప్రజల గుండెల్లో



తెలుగుదేశం పార్టీ చిరస్థాయిగా నిలిచిందన్నారు. ప్రపంచంలో హైదరాబాద్‌ను అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేశారన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని భావించి యువతను విద్య వైపు నడిపించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 105 మంది బడుగు బలహీన వర్గాలు, దళితులను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్ష టిడిపితోనే నెరవేరుతుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ కన్వీనర్ ఉప్పగండ్ల శ్రీనివాసరావు, చిలుకూరు మండల కన్వీనర్ కొండా సోమయ్య, అనంతగిరి మండల కన్వీనర్ చాపల శ్రీను, సీనియర్ నాయకులు ఉన్నం హనుమంతరావు, కొల్లు సత్యనారాయణ, సహదేవ్, గుండు వీరబాబు, షేక్ మస్తాన్, నాగరాజు, రేవంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



దేశంలో, రాష్ట్రంలో న్యాయవాదులపై రోజు రోజుకు దాడులు పెరిగి పోతున్నాయని, వాటిని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్ నాయుడు, కార్యదర్శి సాధు శరత్‌బాబులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లాలో న్యాయవాదిపై దాడికి నిరసనగా బుధవారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కోసం సమగ్ర చట్టాన్ని రూపొందించి దానిని పటిష్టంగా అమలు చేసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వేజెళ్ల రంగారావు, తమ్మినేని హనుమంతరావు, బొబ్బ కోటిరెడ్డి, రహీం, ఉయ్యాల నర్సయ్య, ముల్కా వెంకటరెడ్డి, దావీదు, మంద వెంకటేశ్వర్లు, కోదండపాణి, నాగుల్‌మీరా, నవీన్, శరత్, గోవర్ధన్, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలు బాటసారులకు ఎంతో దోహదపడతాయి

**కోదాడ రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



కోదాడ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యం రద్దీగా ఉండే సాయిబాబా థియేటర్ బజారులో నందు బుధవారం బుడిగం జయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు బుడిగం నరేష్, రాజేష్, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ఎంతో రద్దీగా ఉండే బజారులో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఎండల వల్ల వడదెబ్బ వల్ల ప్రమాదాలు జరగకుండా రద్దీగా ఉండే ప్రదేశాల్లో బాటసారులకు మంచినీళ్లు అందించడం, దాతలు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న బులియన్ మర్చంట్స్ అసోసియేషన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సుందరి వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రీనివాస్, బొలిశెట్టి కృష్ణయ్య, బుడిగం నరేష్‌కుమార్, కౌన్సిలర్ కోట మధు, మైసా రాంబాబు, ఒరుగంటి నవీన్, మేకల నరేష్, ఆరె నవీన్, నూకపంగు రామకృష్ణ, పాయిలి రమేష్, నాగార్జునరెడ్డి, నందుల భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నిరసన

**నడిగూడెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని, సర్వీస్‌ను క్రమబద్దీకరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రొబేషన్ పీరియడ్ పూర్తి అయినందున ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సర్వీస్ క్రమబద్దీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు శ్రీనివాస్, ఉపేందర్, నాగరాజు, పృథ్వీ, మల్లారెడ్డి, ప్రత్యూష, భూలక్ష్మి, విజయలక్ష్మి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో

**నడిగూడెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కోదాడ ఆర్డీవో కిషోర్‌కుమార్ పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారో అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించాలని సూచించారు. ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, సింగిల్ విండో డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యా సంస్థల ఛైర్మన్

**నడిగూడెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



మునగాల సీఐగా బాధ్యతలు చేపట్టిన వీరరాఘవులును బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎంఎస్ విద్యా సంస్థల ఛైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీతాఫల్ ఎస్ఎస్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం. ఏడుకొండలు, సిబ్బంది ఉన్నారు.

# నిరుపేద ముస్లింలకు దుస్తుల పంపిణీ

**మునగాల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



రంజాన్ పర్వదినం సందర్భంగా నిరుపేద ముస్లిం కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నూతన దుస్తులను బుధవారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని మసీదులో మండల వ్యాప్తంగా 170 మంది ముస్లిం కుటుంబాలకు నూతన దుస్తులను పంపిణీ చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో ఈద్గా నమాజ్ చేయుటకు తక్షణమే స్థల సేకరణ చేయాలని తహసీల్దార్ జవహర్‌నాయక్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ముస్లిం మతపెద్దలు జానిమియా, సైదా, ఖాజామియా, దస్తగిరి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు దుస్తుల పంపిణీ

**నడిగూడెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

మండలంలోని సిరిపురంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు బుధవారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ దుస్తులను పంపిణీ చేశారు. 45 మందికి దుస్తులను అందజేశారు. ప్రభుత్వం పండుగలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, ఎంపిటిసి జ్యోతి, ఎంపీడీవో యర్రయ్య, తహసీల్దార్ నాగేశ్వరరావు, నాయకులు దేవబత్తిని వెంకటనర్సయ్య, కాసాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు సోదరభావాన్ని పెంపొందిస్తాయి



*తుంగతుర్తి 19 ప్రభాతవార్త*

హిందు ముస్లీం క్రిస్టియన్ ఐక్యతకు ఇఫ్తార్ విందులు దోహదపడుతాయని పలువురు ముఖ్య నాయకులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని వారు మాట్లాడారు. సౌదిలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డా.అబ్దుల్ భారీ, అబ్దుల్ రసూల్ మనవడు తన తల్లిదండ్రులు అబ్దుల్ నబీ, రజియా బేగంల జ్ఞాపకార్థం గ్రామంలోని నిరుపేద ముస్లీంలకు రంజాన్ పండుల సందర్భంగా చీరలు, పండుగ సామాగ్రి పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి బాబాయిలు సిద్ధిఖ్ పాష, ఆజంలు మాట్లాడుతూ అల్లా తనకిచ్చిన ఆదాయంలో కొంత భాగాన్ని పేదలకు పంచడం వలన అబ్దుల్ భారీ సమాజహితవాదిగా ఆదర్శవాదిగా నిలిచాడని కొనియాడారు. ఈ సందర్భంగా హిందు, ముస్లీం, క్రిస్టియన్ సోదరులు అందరికి కలిపి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మానవులంతా ఒకటేనని కలిసి మెలిసి జీవిస్తూ లౌకికత్వాన్ని నిలపాలని అన్నారు. గత కొన్నేళ్లుగా తన బాబాయ్ సిద్ధిక్ పాష, అబ్బాయి అబ్దుల్ భారీ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికి ఆదర్శంగా నిలు స్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్, ఎంపిటిసి క్రిష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీను, మాజీ వైస్ ఎంపిపి దొంగరి శ్రీను, మాజీ సర్పంచ్ సోమశేఖర్, వెటర్నరి డాక్టర్ శ్రీను, గుండగాని వెంకన్న, రేసు యాదగిరి, డిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ ఉమర్, ఎస్.విజయ్‌కుమార్ మరియు ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

# మామిడి తోటలో అనుమానాస్పద స్థితిలో రైతు మృతి



*తుంగతుర్తి 19 ప్రభాతవార్త*

బండరామారం గ్రామ శివారులో ఉన్న మామిడి తోటలో ఓ రైతు అనుమానాస్పద స్థితిలో చెట్టుకు ఉరేసుకొని మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం వెలుగుచూసింది. స్థానిక ఎస్ఐ డానియల్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన వెలుగు అంజయ్య(70) ఆదివారం మధ్యాహ్నం తోటకు వెళ్తున్నానని చెప్పి ఇంటికి రాకపోవడంతో మృతుడి భార్య అమ్మాయమ్మ హనుమకొండలో ఉంటున్న తన కూతురు యాకలక్ష్మికి ఫోన్ ద్వారా తెలిపిందని తెలిపారు. ఆమె మామిడి తోట కాపలదారిగా ఉన్న ఉంగయ్యను తన నాన్న గురించి వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నించగా ఫోన్ కలవలేదు. దీంతో మంగళవారం సాయంత్రంతోట కాపలదారు ఉంగయ్య తుంగతుర్తిలో ఉన్న వెలుగు అంజయ్య ఇంటికి వచ్చి మామిడి తోటలో అంజయ్య చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడని తెలిపారు. దీంతో ఆమె సంఘటన స్థలానికి చేరుకొని చేతిపై గాయాలతో కుళ్లిపోయి స్థితిలో తన భర్త అంజయ్య చెట్టుకు ఉరి వేసుకొని వేలాడుతున్నాడని తెలిపిందని తెలిపారు. దీంతో తన తండ్రి మృతికి ఆస్తి విషయంపై తమ బంధువైన పిట్టల అంజయ్య, మడ్డి కృష్ణమూర్తి, జంగిలి జగన్నాధం, పొదిలి సుధాకర్, జంగిలి సురేష్, ఇమ్మడి సోమనర్సయ్యపై అనుమానం ఉందని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.గతంలో వీరు ఆస్తి విషయంలో నాన్నను చంపుతామని బెదిరించారని తెలిపారు. ఇట్టి ఆస్తి కేసు కోర్టులో పెండింగ్‌లో ఉందని నాన్న మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మృతుడి కూతురు యాకలక్ష్మి ఫిర్యాదు మేరకు అనుమానస్పద కేసుగా నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వెలుగు అంజయ్య హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి



ఫోటో టిఎంజి 06 సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

*తుంగతుర్తి 19 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన రైతు వెలుగు అంజయ్యను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని దీనికి కారకులైన వారిపై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆస్తి విషయంలో కుటుంబ తగాదాలు ఉన్నాయని అన్నారు. దీనిని ఆసరాగా చేసుకోని కొందరు అధికార పార్టీకి చెందిన ఇమ్మడి సోమనర్సయ్య అతని అనుచరులు భూమిని స్వాహ చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో అతడిని ఎన్నోసార్లు భయబ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. అట్టి భూమిపై అధికార పార్టీ నాయకుల కన్ను పడిందని ఆరోపించారు. భూమిని పలుమార్లు స్వాధీనం చేసుకోవడం కోసం అతడిని బెదిరించారని వినకపోవడంతో హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించినట్లు ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వెలుగు అంజయ్య హత్యపై విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఉప్పల లింగయ్య, అంబటి రమేష్, నారాయణదాసు నాగరాజు, చర్లపల్లి వెంకన్న, శ్రీశైలం, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ టి.వి ఆపరేటర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

*నూతనకల్ 19 ప్రభాతవార్త*



మండల కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం బుధవారం మండల కేంద్రంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కూరేషం జగదీష్, కార్యదర్శిగా యాస సోమిరెడ్డి, ఉపాధ్యక్షులుగా చింతారెడ్డి గోపిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా రాగి బ్రహ్మాచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జగదీష్ మాటా ్లడుతూ కేబుల్ ఆపరేటర్లకు ఏలాంటి సమస్యలు వచ్చిన తాను ముందుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు జలగం శ్రీనివాస్, మొరిగాల వెంకన్న, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

*నూతనకల్ 19 ప్రభాతవార్త*

మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో యాదవ సంఘం గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బోయిని బచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా కాస శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల కిరణ్, కోశాధికారిగా ఏర్పుల అవిలయ్య, సలహాదారుడిగా పెద్దింటి గంగమల్లులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నిక కాబడిన సభ్యులందరు తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి కోసం అహర్నిషలు శ్రమిస్తామని పేర్కొన్నారు. అనంతరం వారిని సర్పంచ్, పిఏసిఎస్ చైర్మెన్ కనకటి సునిత వెంకన్న,వైస్ ఎంపిపి జక్కి పరమేష్, ఆలయ చైర్మెన్ కనకటి పల్ల వెంకన్న, ఉప సర్పంచ్ మన్యం రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు పెద్దింటి మధు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు మార్కెట్‌కు సెలవు

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*

నేడు గురువారం అమావాస్య సందర్భంగా మార్కెట్ యార్డుకు సెలవు ఉంటుంది. కాబట్టి రైతులు మార్కెట్‌కు ఏలాంటి సరుకులు తీసుకరావద్దని మార్కెట్ సూపర్‌వైజర్ అల్తాఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేళ మార్కెట్‌కు సరుకులు తెచ్చిన యెడల ఖరీదు, కమిషన్ దారులే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన తెలిపారు.

## పేద ముస్లీంలకు దుస్తుల పంపిణీ


*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రంజాన్ పండుగను పురస్కరించుకోని ప్రారంభమైన పేద ముస్లీంలకు బుధవారం మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పండుగలకు ప్రాధాన్యత కల్పిస్తూ అర్హులైన వారందరికి అభివృద్ధి ఫలాలు అందే విధంగా ఉద న్నారు. ఇలాంటి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, తహసీల్దార్ రమణరెడ్డి, కోఆప్షన్ మెంబర్ పాష, బిఆర్ఎస్ నాయకులు రవిందర్, ఖలీం, ఖాసీం, నరోత్తంరెడ్డి, షాదిక్ అలీ, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్

*నాగారం 19 ప్రభాతవార్త*



నాగారం మండల కేంద్రంలోని సెర్ఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల పరిధిలోని వర్ధమానుకోట పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం తహ సీల్దార్ హరిచంద్రప్రసాద్ ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల్లో రైతులకు కనీస వసతులైన టెంట్, మంచినీళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. తాను కనుగొన్న ఒక తొక్కలో పాల్గొంటే కట్టెలు చేయడం తప్పు అని హెచ్చరించారు.

## రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

*నాగారం 19 ప్రభాతవార్త*



రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నాగారం మండల వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని డి.కొత్తపల్లి, మామిడిపల్లి, పస్తాల, పసునూరు, లక్ష్మిపురం, శాంతినగర్ గ్రామాల్లో మహిళ సమాఖ్య మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు బంధు లాంటి గొప్ప పథకాన్ని దేశంలో ఏ ప్రభుత్వం కూడా ప్రవేశపెట్టలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, ఎంపిడిఓ శోభరాణి, ఏఓ గణేష్, ఏపిఎం ఆనంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ యారాల రాంరెడ్డి, సర్పంచ్‌లు యారాల నర్సింహ్మారెడ్డి, బిల్లా పుష్పమాల సత్తిరెడ్డి, మల్యాల ఈశ్వరమ్మ, వేల్పుల సాలయ్య, సుధాకర్, నాగుల్‌మీరా, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కావ్య, రాణి, అరుణ, రేణుక, మమత, కళ్యాణి, స్నేహలత, ఉమ, స్వరూప, షర్మిల, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి ఒక వరం ..

**-రూ.1.25 కోట్ల విలువ చెక్కులు పంపిణీ**

**-ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**

*భువనగిరి, ప్రభాతవార్త :*

భువనగిరి మున్సిపాలిటీ, మండలానికి చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను 124 మందికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బుధవారం అందజేశారు. చెక్కులతో పాటు ఎమ్మెల్యే సొంత డబ్బులతో పోచంపల్లి పట్టుచీర, దోతి, టవల్‌ను ఆడపడుచులకు లాంఛనంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల మాట్లాడుతూ .. ఈ రోజు చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలలో చాలా ఇష్టమైన పథకం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అని తెలియజేశారు. భువనగిరి పట్టణానికిమండలానికి కలిపి మొత్తం 124 చెక్కులు, ఒక్కొక్క చెక్కు విలువ రూ.1,00,116లు, సుమారు రూ.1.25 కోట్ల రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆడపడుచులు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. రాష్ట్రంలో పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్ పెద్దన్నలా బాధ్యత తీసుకున్నాడని, తెలంగాణలో పేదలకు కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేవని సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని, సీఎం కేసీఆర్ ముందుకు వెళుతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందని కుటుంబాలు లేవని, ప్రతి నిరుపేద అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎడ్ల రాజేంద్రరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షులు ఏ.వి.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్‌టీపీ అసెంబ్లీ నియోజకవర్గ కో.కన్వీనర్‌గా అతహర్

*భువనగిరి, ప్రభాతవార్త :*



వైఎస్సార్ తెలంగాణ పార్టీ భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ కో.ఆర్డినేటర్‌గా పట్టణానికి చెందిన మహమ్మద్ అతహర్‌ను నియమిస్తూ పార్టీ అధినేత్రి వై.ఎస్.షర్మిల నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా అతహర్ విలేకరులతో మాట్లాడుతూ .. పాదయాత్ర సమయంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇద్దరిని చొప్పున కో.ఆర్డి నేటర్లుగా నియమించడం జరుగుతుందని తరువాత ఎవరైతే పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారో వారిని గుర్తించి ఒక్కరిని మాత్రమే అసెంబ్లీ కో.ఆర్డినేటర్‌గా నియమించారని అన్నారు. పార్టీ కోసం చేస్తున్న కృషిని చూసి పార్టీ అధినేత్రి తనపై నమ్మకంతో బాధ్యత అప్పజెప్పినందుకు ఎస్.షర్మిలమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి, కోర్ కమిటీ సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాస్వామ్య మనుగడకు వెన్నముక రాజ్యాంగం

**రిటైర్డ్ ఐఎఎస్ చొల్లేటి ప్రభాకర్**

*వేములపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగం దశ, దిశ, నిర్దేశాలు, విధి విధానాలు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక విధులు, హక్కుల గురించి తెలియజేసే లిఖితమైన మహత్తర గ్రంథమే భారత రాజ్యాంగం. ప్రభుత్వ పాలన ఎలా ఉండాలో ప్రజలకు, పాలకులు, ఏవిధమైన పరిపాలన చేయాలో తెలియజేసే శాసనవ్యవస్థ, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల సమన్వయం తెలిపేదే భారత రాజ్యాంగమని విశ్రాంత ఐఎఎస్ చొల్లేటి ప్రభాకర్ అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగం పట్ల అవగాహన కార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునీత కృపయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా డా.బి.ఆర్ అంబేద్కర్‌ను 1947 ఆగస్టు 29న ఎన్నుకోవడం జరిగిందన్నారు. రాజ్యాంగ నిర్మాణానికి 2సంవత్సరాల 11నెలల 18రోజులు పట్టిందన్నారు. ఓట్లను సొమ్ముకు, లిక్కరుకు, ప్రలోభాలకు అమ్ముకునే ఓటర్లు ఆలోచించి ప్రజాస్వామ్య రాజ్యాంగ బద్దమైన పాలనకోసం అందరూ మారాలన్నారు. అనంతరం ప్రజా స్వామ్య పరిరక్షణ సేవాసమితి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ఒక విశ్లేషణ, ప్రజాస్వామ్య ప్రస్థానం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునీత కృపయ్య, ప్రజాస్వామ్య పరిరక్షణ సేవా సమితి చైర్మన్ పాశం నరేందర్ రెడ్డి, చింతగిరి చైతన్య,ఉట్లపల్లి, పాములపాడు సర్పంచులు చిర్ర మల్లయ్య యాదవ్, తక్కలపల్లి శ్రీను, యాతం లక్ష్మీ, నరేందర్ రెడ్డి, నాగవెల్లి మధు, మాలి కాంతరెడ్డి, మహ్మద్ ఆరిఫ్, ఏర్పుల వెంకటయ్య, జమీందార్ సామెల్, పుట్టల శ్రీనివాస్, బొంగరాల వినోద్, బొంగరాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ కుట్టు శిక్షణకేంద్రం ప్రారంభం

*నేరేడుచర్లరూరల్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో లయన్ స్క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఉచిత కుట్టుశిక్షణకేంద్రం ప్రారంభించారు. గ్రామంలోని బిక్షాపతి కృష్ణకుమారి ట్రస్ట్ బిల్డింగ్‌నందు గ్రామంలోని మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభించినట్లు లయన్ స్క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ శిక్షణకేంద్రాన్ని మహిళలు ఉపయోగించుకొని స్వావలంబన దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్‌చైర్మన్, లయన్స్‌క్లబ్ పూర్వ అధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్, ట్రస్ట్ సభ్యులు సుంకర శ్రీరామ్మూర్తి, లయన్స్‌పూర్వ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, కందిబండ శ్రీనివాస్, లింగబోయిన రామకృష్ణ, చల్లా ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు లక్ష్మారెడ్డి, విశ్వనాథ్, అరబండి సావిత్రి, శ్రీనివాస్, శిక్షణకేంద్రం ట్రైనర్ మేకల సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో డంపింగ్ యార్డ్ బయోమైనింగ్ ప్రాసెస్ పనులు పూర్తి చేయాలి

**-మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ**

*భువనగిరి, ప్రభాతవార్త :*

వచ్చే నెల 15వ తేదీ లోగా భువనగిరి మున్సిపాలిటీలోని డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న బయోమైనింగ్ ప్రాసెస్ పనులు పూర్తి చేసుకోవాలని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం భువనగిరి పట్టణంలోని తుక్కాపూర్ రోడ్డులోని డంపింగ్‌యార్డ్‌లో జరుగుతున్న బయోమైనింగ్ ప్రాసెస్ ప్రక్రియను ఆయన జిల్లా స్థాయిన సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ కలిసి పరిశీలించారు. డంపింగ్‌యార్డ్‌లో ఇంటింటా సేకరించిన రోజువారి వ్యర్థాలు బయోమైనింగ్ ప్రాసెస్ ప్రక్రియ 50 శాతం పూర్తయ్యినందున వచ్చే నెల 15లోగా మిగతా బయోమైనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రాసెసింగ్ అనంతరం ఎరువును రైతులకు, ప్లాస్టిక్ వ్యర్థాలను సిమెంట్ పరిశ్రమలకు తరలించాలని సూచించారు. ఖాళీ అయిన డంపింగ్ యార్డు స్థలంలో ఆహ్లాదకరంగా, సుందరీకరణ పనులతో చక్కని పార్కు నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రసాదరావు, బయోమైనింగ్ ఏజెన్సీ సాగర్ మోటార్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.





# వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం

*మేళ్లచెరువు ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం కుల వివక్ష వ్యతిరేక పోరాటసంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా దళితవాడలో జరిగిన సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోటా గోపి, పట్టెపు సైదులు మాట్లా డుతూ కేం ద్ర ప్రభుత్వం దళితులపట్ల, బడుగు, బలహీనవర్గాల పట్ల వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ బడుగు, బలహీన వర్గాలకు అనేక విధాలుగా నష్టం చేస్తున్నా న్నరని ఆరోపించారు. భారత రాజ్యాంగం ప్రకారం బడుగు, బల హీనవర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పలు సమస్యలపట్ల సుదీర్ఘంగా చర్చించారు. ఈ సభలో స ంఘం ముఖ్య నాయకులు శంభయ్య, నాగరాజు, మరియమ్మతోపాటు పెద్ద సంఖ్యలో బడుగు, బలహీనవర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలి

**-ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి**

*భువనగిరి, ప్రభాతవార్త :*

పిల్లలపై, మహిళలపై జరుగుతున్న నేరాలు, తగ్గించుటకు, దాడులను సమర్ధవంతంగా నివారించడానికి న్యాయస్థానాలు పటిష్టంగా పనిచేయాలని భువనగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కోర్టు (ఫోక్సో) స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సీనియర్ న్యాయవాది గజ్జల రవిందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. జిల్లాలో క్రైం రేట్ తగ్గించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. నూతనంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లుగా నియమించబడిన న్యాయవాదులను ఆయన అభినందించారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని కలిసిన న్యాయవాదులను ఆయన అభినందించారు. వీరిలో భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, సీనియర్ సివిల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది గొట్టిపాముల బాబురావు, స్పెషల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుడ్ల స్వామి, సీనియర్ న్యాయవాదులు సింగనబోయిన నర్సింహాయాదవ్, పైళ్ల లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



# పాలీసెట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

*నాగార్జునసాగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*

తెలంగాణ పాలీసెట్ ప్రవేశాలకు దరఖాసు ్తల ఆహ్వానం 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ విలయ్య తెలిపారు. 10వ తరగతి పూర్తిచేసి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ఏప్రిల్ 24లోగా పాలీసెట్ కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర మంత్రుల వ్యాఖ్యలపై బిజెపి నేతల ఖండన

**చౌటుప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డిలు విచక్షణ కోల్పోయి అనాలోచితంగా బిజెపి కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులపై మాట్లాడం దారుణమని, వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామని పలువురు బిజెపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బిజెపి నాయకులు దూదల భిక్షం, ఊడుగు వెంకటేశం, దాసోజు భిక్షమాచారి, బత్తుల జంగయ్య, గోశిక రాజేందర్, ఎల్లంకి పాండు, బోయ అంబేద్కర్, బోయ లింగస్వామి, కట్ట కృష్ణ, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి, మునగాల మహిపాల్‌రెడ్డి, బాతరాజు లింగస్వామి, బాతరాజు శంకరయ్య



తదితరులు పాల్గొని మాట్లాడుతూ చౌటుప్పల్‌లో ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆస్పత్రిలో కనీస మౌళిక సదుపాయాలు కల్పించకుండా ఈ ప్రాత ప్రజలను మోసం చేస్తూ నేడు కొత్త డ్రాగామా వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించడం బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. సిహెచ్‌సిలో వైద్యులు పోస్టులు సుమారు 15 మంది ఉండాల్సిన సమయంలో కేవలం ముగ్గురు వైద్యులు మాత్రమే ఉన్నారన్నారు. ఇప్పటి వరకు మత్తు డాక్టర్ లేరన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షునికి ఘన సన్మానము

**చౌటుప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమితులైన బోయ దేవేందర్‌ను స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీ ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో, ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో క్రియాశీలకంగా పనిచేసి నేడు మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బోయ లింగస్వామి, జిల్లా నాయకులు సుక్క అర్జున్, చెంచల శ్రీనివాస్, బొడ్డు శ్రావణ్‌కుమార్, ఎంఐఎఫ్ జిల్లా



ఉపాధ్యక్షులు బోయ రాము, ఆరుట్ల లింగస్వామి, బోదుల నరేష్, ఊదరి మహేష్, వెలువర్తి జంగయ్య, బీమనపల్లి శివ, బోయ శ్రావణ్‌కుమార్, బోదుల లింగస్వామి, బోదుల శ్యామ్, బోయ నిరంజన్, బోయ ప్రకాష్, బోదుల గణేష్ తదితరులున్నారు.

## విబికెల సమస్యలు తీర్చాలి


**కేతేపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**



విబికెల సమస్యలు తీర్చాలని కేతేపల్లి మండల ఎంపిడిఓ కార్యాలయం ముందు మండల విబికెలతో కలిసి వారికి మద్దతు తెలుపుతూ భారతీయ జనతాపార్టీ ధర్నా నిర్వహించారు. విబికెలకి ప్రస్తుతం నెలకు ఇచ్చే రూ. 3600 జీతం ఏమాత్రం సరిపోవట్లేదని, వారి జీతాలు పెంచాలని వారికి పది లక్షల ఆరోగ్య భీమా కల్పించాలని, అర్హత కల్గిన వారికి సిసిలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత, రాష్ట్ర బిజెపి నాయకులు మరియు కేతేపల్లి మండలం ఇంచార్జి షేపూరి రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు జటంగి రామచంద్రయ్య, మాజీ మండల అధ్యక్షులు తాడోజు నర్సింహ్మ చారి, ప్రస్తుత కేతేపల్లి మండల బిజెపి అధ్యక్షులు రాచకొండ గోపి, మండలప్రధాన కార్యదర్శి పిట్టల వెంకట్, మండల కోశాధికారి రాచకొండ చంద్రశేఖర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గద్దం వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిసార్ట్స్ నిర్వహకులకు నోటీసులు

**బీబీనగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం కొండమడుగులోని ప్రముఖ రిసార్ట్‌లో గత మాసంలో కలెక్టర్ చేసిన ఫుడ్ సాంపిల్స్‌లో కల్తీ ఉందని తేలడంతో బుధవారం ఫుడ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ ఆఫీసర్ డా।।ఎం.సుమన్ కల్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు రిసార్ట్స్ నిర్వాహకులకు నోటీసులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహార పదార్థాలను కల్తీ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

**తిరుమలగిరి 19 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల బిక్కేరు వాగు నుండి ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొనిసీజ్ చేసినట్టు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. అనుమతులేకుండా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. అనుమతులు తీసుకోని ఇసుక రవాణా చేసుకోవాలని ఆయన తెలిపారు.

## బిజెపి కార్యకర్తలకి మరియు ప్రజలకి అండగా నిలుస్తుంది

**కేతేపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలంలో గల భీమారం గ్రామం మరియు కేతేపల్లి గ్రామాలకి చెందిన జిల్లా కార్యవర్గసభ్యులు కూరెల్లి వెంకటేశ్వర్లు గారి అమ్మ, మరియు మండల మహిళామోర్చ అధ్యక్షురాలు సమ్మెట విజయలక్ష్మి కొద్ది రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా వారిని పరామర్శించి వారికి చెరో రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత, జిల్లా కార్యవర్గ సభ్యులు జటంగి రామచంద్రయ్య, మాజీ మండల అధ్యక్షులు తాడోజు నర్సింహ్మచారి, మండల అధ్యక్షులు రాచకొండ గోపి, మండలప్రధాన కార్యదర్శి పిట్టల వెంకట్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గద్దం వేణుగోపాల్‌రెడ్డి, సమ్మెట రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం స్వర్ధర్ రెడ్డి దాతృత్వం

### జాను కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సహాయం

**మాడ్గులపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



మాడ్గులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామ పంచాయితీ పరిధిలోని దేవతలబావిగూడెంలో వేములపల్లి మండలం సల్కునూరు పిఏసిఎస్ యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీగా పనిచేస్తూ సీత్యాతండా గ్రామానికి చెందిన రమావత్ జాను మంగళవారం వడదెబ్బకు గురై అకస్మాత్తుగా మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న సల్కునూరు పిఏసిఎస్ ఛైర్మన్ గడ్డం స్వర్ధర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జాను పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ బుధవారం జాను మృతదేహానికి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి మృతుని కుటుంబానికి రూ.లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐరుగు వెంకటయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొమ్మకల్లు గ్రామపంచాయితీ సర్పంచ్ మారుతి వెంకటరెడ్డి, సీత్యాతండా సల్కునూరు సర్పంచులు వాంకుడోతు సుధాకర్ నాయక్, అంకపాక రాజు, సల్కునూరు ప్రాథమిక సహకార సంఘం కార్యదర్శి వాకిటి నరేష్, డైరెక్టర్లు పల్లె బిక్షం, హరికృష్ణగౌడ్; వెంకటయ్య, లింగయ్య, వాంకుడోతు నాగేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ స్టేట్ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో స్టేట్ ర్యాంకులు సాధించిన న్యూవిజన్ విద్యార్థులు

**నకిరేకల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**




శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ హైద్రాబాద్ వారిచే 2023 సంవత్సరానికి నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ అబ్దుల్‌కలాం మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్‌లో న్యూవిజన్ (తమ) పాఠశాలకు చెందిన యం.పూజిత 8వ తరగతి స్టేట్ ఇంగ్లీస్ ఒలంపియాడ్‌లో ఫస్ట్ ర్యాంకు సాధించారని అలాగే సిహెచ్ రుద్రవేణి, డి. భవ్యహర్షిని ఏడవ తరగతి, టి. దీక్షిత, వై. ఐశ్వర్యసాయి, జి. విగ్నేష్ ఆరో తరగతి, ఎస్. శ్యామూల్‌రాజ్, యం. వర్షిక ఐదవ తరగతి, డి.సిరి 9వ తరగతి, ఎస్‌కె. రెహాన్ 8వ తరగతి అఫ్రూజ్ అలియా ఏడవ తరగతి వివిధ విభాగాలలో జిల్లాస్థాయి ర్యాంకులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.అశోక్ కుమార్ తెలిపారు. రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి ర్యాంకర్లను వరంగల్‌లో జరిగిన అవార్డు ఫంక్షన్‌లో ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ నిర్వాహకులు షీల్డ్ మరియు ప్రశంసా పత్రాలతో సత్కరించడం జరిగిందని పాఠశాల యాజమాన్యం తెలియజేశారు. తమ పాఠశాలలో జరిగే రెగ్యులర్ ఐఐటి మ్యాథ్స్ సైన్స్ ఇంగ్లీష్ మరియు జి.కె తరగతుల వల్లే మరియు అనుభవజ్ఞులైన యాజమాన్యం ఉపాధ్యాయుల వల్లే ఇది సాధ్యమైందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు మేధావులు పాల్గొని ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు

**సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో మైనార్టీ నాయకుడు ఎండి.రహీం షరీఫ్ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యుగేందర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయులు మాదగోని జంగయ్యగౌడ్, వివిధ పార్టీల ఆ పార్టీ నాయకులు దామ రాము యాదవ్, ఉప్పల లింగస్వామి, చిలువేరు అంజయ్య, ఏపూరి సతీష్, మందుగుల బాల్‌కృష్ణ, ఎండి.పహజ్‌బాయి, సోయల్, మసూద్, అఖిల్, అబ్బు తదితరులున్నారు.

## బిఆర్‌టియు నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు

**వేములపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



వేములపల్లి మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గత మూడురోజులుగా బిఆర్‌టియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు బుధవారం కాంగ్రెస్ పార్టీ మద్దతు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎంపిపి పుట్టల సునీత కృపయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విఓఎలకు ఉద్యోగభద్రత కల్పించి, డ్రెస్ కోడ్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావు ఎల్లారెడ్డి, రేగట్టి రవీందర్ రెడ్డి, పుట్టల శ్రీనివాస్; ఆమనగల్లు పంచాయితీ సర్పంచ్ వలంపట్ల యూన్సీప్రవీణ్, రామచంద్రు, మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు, బుసిరెడ్డి వెంకటరెడ్డి, పల్లా వెంకన్న , పల్లా అశోక్ సతీష్; దైదగిరి, మాతంగి చంటి, దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చిర్రా క్రాంతి పాల్గొని మద్దతు తెలిపారు.

## గుండె జబ్బులపై ప్రతి ఒక్కరు సంపూర్ణ అవగాహనతో ఉండాలి

*చౌటుప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



జుప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వయస్సుతో సంబంధం లేకుండా గుండెజబ్బులకు గురౌతున్నారని, గుండె జబ్బుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం గుండెపోటు నివారణ–తీసుకోవాల్సిన అంశాలపై మున్సిపల్ సిబ్బందికి సిపిఆర్ కాటం రాజు ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుండెపోటు వచ్చిన సమయంలో తీసుకోవాల్సిన అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ మేనేజర్ వెంకటేశ్వర్లు, ఆర్‌ఓ మధుసూదన్‌రావు, ఆర్‌ఐ రఘుపతి, సానిటరి ఇన్స్‌పెక్టర్ హనుమాన్ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## ముస్లీం సోదరులకు రంజాన్ కానుకల అందజేత

*బీబీనగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



జుప్రశాంతమైన వాతావరణంలో రంజాన్ వేడుకలను నిర్వహించుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ప్రతి ఏటా ముస్లీం సోదరులకు రంజాన్ మాసంలో ఎమ్మెల్యే సొంత నిధులతో అందించే కానుకలను బుధవారం సాయంత్రం ముస్లీం సోదరులకు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం కుటుంబాలన్నీ సుఖ సంతోషాలతో రంజాన్ వేడుకలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోలి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, నారగోని మహేష్‌గౌడ్ తదితరులున్నారు.

# సమాజాన్ని మానవీకరించే సాధనం అంబేద్కరిజం

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

మహనీయుల జయంతి ఉత్సవాల పేరిట డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్, మహాత్మ జ్యోతి బాపూలే, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మహాత్మ గాంధీ యూనివర్సిటీలో నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కవి, వాగ్గేయకారుడు, శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యార్థులను ద్దేశించి మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని మానవీకరించే అద్భుత సాధనం అంబేద ్కరిజమని కొనియాడారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రా తృత్వం, మానవ హక్కులు, సామాజిక న్యాయం సూత్రాల ఆధారంగా ఒక సమ్మిళిత సమాజానికై అడుగులు వేయాలని కాంక్షించారు. సామాన్య నేపథ్యాల నుండి వచ్చిన ముగ్గురు నాయకులు, అసామాన్య మైన ప్రతిభా



పాటవాలతో, త్యాగాలతో ఒక కొత్త పంథాను సృష్టించారని కొనియాడారు. విద్యార్థులు వారి జీవితాలను అధ్యయనం చేసి స్ఫూర్తిని పొంది ముందుకు సాగాలని సూచించారు. సంఘ చైతన్యం, సామాజిక చైతన్యం మన మనుగడకు అత్యంత ఆవశ్యకమని దాని ద్వారా అద్భుతాలు సాధించగలమన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను నేడు ప్రపంచ ం విశ్వవిజ్ఞాన మూర్తిగా ప్రపంచ వ్యాప్తంగా కీర్తించబడడం మన దేశానికి గర్వకారణమన్నారు. అంటరానితనం నేటికీ భారతదేశ సమాజంపై మాయని మచ్చగా నిలిచిందన్నారు. కుల సమస్యను పరిష్కరించకుండా ఎవరూ నిజమైన దేశ భక్తులు కాలేరన్నారు. ఆధిపత్య భావజాలాలు, కుల భావజాలాలు, జెండర్ సమస్యలను పరిష్కరించిన నాడే భారతదేశం విశిష్టంగా ప్రకటించుకుని వసుధైక కుటుంబం సాధ్యపడుతుందన్నారు. డాక్టర్ కోయి కోటేశ్వరరావు మూర్తిని కాదు వారి స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలన్నారు. నిత్యజీవితంలో ఎదురయ్యే అవరోధాలను ఎదురించి ఎలా ఎదగాలో వీరి జీవితాలు మనకు ఒక చక్కని సందేశమన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓఎస్‌డి ఆచార్య అలా ్వల రవి, మదిలేటటి, మిరియాల రమేష్, సబీనా హెరాల్డ్, ప్రిన్సిపాల్స్ ఆకుల రవి, శ్రీదేవి, సైదులు, అనిత, శేఖర్, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

# మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు: కూసుకుంట్ల

*మర్రిగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు మధ్య దళారీలను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శివన్నగూడ, ఖుదాభక్షుపల్లి, నామాపురం, మర్రిగూడ గ్రామా ల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మర్రిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతుబ ంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని కొనియాడారు. ఇలాంటి రైతు పథకాలను దేశవ్యాప్త ంగా అమలు చేయాలనేదే ఆయన ఆకాంక్ష అని తెలిపారు. వరి ధాన్యం



కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవలకు పాల్పడినా భాద్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కే ంద్రాల్లో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులు, ఆరోగ్య మిత్ర సభ్యులు. విఓఎలు, మర్రిగూడ యూత్ బెటర్ సొసైటీ సభ్యులు తమకు సమస్యలను పరిష్క రించాలని ఎమ్మెల్యేకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, చైర్మన్లు బాలం నర్సింహ, పందుల యాదయ్య, దంటు జగదీశ్వర్, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఏవో స్పందన, రైతుసమన్వయ సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, దళిత బంధు డైరెక్టర్ లఫంగి నర్సింహ, రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్లు రాములు, కొండలు, మేకల గోవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ సెక్రటరీ శ్రీనివాస్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# బార్లు వెల వెల ... పర్మిట్ రూమ్‌లు కళకళ

*కోదాడ రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

కోదాడ పట్టణంలో అనుమతులు పొంది ఉన్న బార్లు వినియోగదారులు లేక వెలవెలబోతుండగా వైన్స్‌లకు సంబంధించిన పర్మిట్ రూమ్‌లు మాత్రం మందుబాబులతో కళకళలాడుతున్నాయి. పట్టణంలో ఎక్సైజ్‌శాఖ నిబంధనల మేరకు మూడు బార్లు, రెండు స్పీడ్ బార్లు ఏర్పాటు చేయబడ్డాయి. వినియోగదారులకు మందుతో పాటు ఆహార పదార్థాలను అందించే అవకాశం బార్లలో మాత్రమే ఉంటుంది. అందు కోసం బార్లకు సంబంధించి చెల్లించే ఫీజులు అధిక మొత్తంలో ఉంటాయి. వైన్స్‌లో కూర్చుని మందు తాగేందుకు అనుమతులు ఉండనందున నిర్ణీత వైశాల్యం కలిగిన పర్మిట్ రూమ్లను మాత్రమే అనుమతించడం జరుగుతుంది. పర్మిట్ రూమ్‌లలో మందుబాబులకు ఎలాంటి ఆహార పదార్థాలను సప్లయ్ చేయకూడదనేది ప్రభుత్వ నిబంధన. ఈ నిబంధనలకు కోదాడ పట్టణంలోని వైన్స్‌లు అతీతమా అని ఆశ్చర్యపడే విధంగా



పట్టణంలోని వైన్స్‌లు పర్మిట్ రూమ్‌లను నిర్వహిస్తున్నాయి. పట్టణంలో అనుమతులు పొందిన వైన్స్‌లు 11 ఉండగా ప్రతి వైన్స్‌లో ఉన్న పర్మిట్ రూమ్‌లు బార్లను తలపించే విధంగా నిర్వహించబడుతున్నాయి. ఖమ్మం క్రాస్‌రోడ్డులో ఎదురెదురుగా ఉన్న రెండు వైన్స్‌లలో పర్మిట్ రూమ్‌లను చూసినట్లయితే బార్ అండ్ రెస్టారెంట్‌లలో కూడా అంత మంది మందు బాబులు ఉండరేమోననే భావన కలుగుతుంది. అన్ని రకాల ఆహార పదార్థాలు అక్కడ అంద ేజేయబడతాయి. ప్రతి నిత్యం ఉదయం నుండి వైన్స్‌లు మూసేంత వరకు అదే విధంగా కొనసాగుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులకు కానీ పోలీస్ అధికారులకు కానీ కనబడక పోవడం విచారకరం. అవే కాకుండా సూర్యాపేట రోడ్డు, హుజూర్‌నగర్ రోడ్డులలో గల వైన్స్‌ల పర్మిట్‌రూమ్‌ల పరిస్థితి అదే విధంగా ఉంటుంది. బార్లు నడవక ఫీజులు చెల్లించలేక రెండు బార్లు పట్టణంలో మూసివేయబడ్డాయి. ఈ వ్యవహారం పట్టణ ప్రజలందరికీ తెలిసినప్పటికీ ఎక్సైజ్‌శాఖ వారి కంటికి మాత్రం కనబడడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. వైన్స్‌లు నిబంధనలు పాటించకపోయినా వారిని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు మత్తును వదిలి సంబంధిత వైన్స్‌ల నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

*మర్రిగూడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



100 పడకల ఆసుపత్రిని మర్రిగూడకు రద్దు చేసి చౌటుప్పల్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వైఖరికి నిరసనగా బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో పలు పార్టీల నాయకులు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. గత మూడు రోజులుగా మర్రిగూడలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు కోసం శాంతియుతంగా ధర్నా చేస్తున్న క్రమ ంలో అర్ధరాత్రి భగ్నం చేయడానికి కారకులైన తెరాస పార్టీ నాయకులను ప్రోత్సహించడం ఎమె ్మల్యేకు తగదన్నారు. అనంతరం పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేశారు. మరో పక్క కొంత మంది నాయకులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం పోలీసులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు వస్తున్న తరుణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆసుపత్రి స్థాయి పెంపుకు చేసిన ధర్నాలో క్రియాశీలకంగా వ్యవహరించిన స్థానిక సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్‌లను పోలీసులు అరెస్టు చేయకపోవడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల శ్రీనివాస్, రాందాస్ శ్రీనివాస్, మెండు దీపికారెడ్డి, అమరేందర్‌రెడ్డి, గోపాల్, వెంకటంపేట బాలయ్య, రాజేందర్‌నాయక్, పగడాల లింగయ్య, అంజయ్య, నర్సింహ, పరశురాం, లింగస్వామి, శంకర్, అంజయ్య, కిషోర్ ఉన్నారు. ఎమ్మెల్యే కార్యక్రమ ం అన ంతరం అరెస్టు చేసిన నాయకులను వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

## ఉపాధి పనుల పరిశీలన

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో ఉపాది హామీ పని ఫిష్ ఫౌండ్ పనులను బుధవారం ఎంపిడిఓ రాములు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా జరుగుతున్న పనుల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్ లహరి, సర్పంచు యాదవరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహా తదితరులున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని లింగరాజు పల్లి గ్రామానికి ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి పదిహేను రోజులు గడుస్తున్న కూడా ధాన్యాన్ని కొనడం లేదని, ఎప్పుడు వడగండ్ల వాన పడుతుందో తెలియక రైతులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రింభవళ్ళు కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం మాత్రం కొనుగోల్లను వెంటనే ప్రారంభించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగలో చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు టెంట్లు, మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు భద్రయ్య, శేఖర్, నర్సింహ, మంజుల, నర్సమ్మ, శ్రీను, మునుకుంటల్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి

## మత సామరస్యానికి ప్రతీక తెలంగాణ

... చింతపల్లి ,19,ఎప్రిల్,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి విశేష కషి చేస్తున్నదని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామం విటి నగర్‌లోముస్లీం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా మసీదులో తన స్వంత ఖర్చులతో వెంకట్‌రెడ్డి నిత్యావసర సరుకులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి ప్రతీకఅని అన్నారు. మైనార్టీల పిల్లలకోసం అద్భుతమైన రెసిడెన్సియల్ పాఠశాలలను నిర్మించి నాణ్యమైన విద్యను అందిస్తుందని అన్నారు. అదేవిదంగా నిరుపేద ముస్లీం యువతలపెండ్లి కోసం షాదిముబారక్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు.మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రుణాలు మంజూరు,అనేకమంది మైనార్టీ క్రీడాకారులు రాష్ట్ర

ప్రభత్వ ప్రోత్సాహంతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని,రాష్ట్ర ఖ్యాతిని ఇనుముడించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, బిసిసెల్ అధ్యక్షులు ఆకుతోట నర్సింహ, బిఆర్ఎస్ నాయకులు కొండూరు శ్రీనివాస్, ఒరుగంటి యాదయ్య, నాదిరి రమేష్,పూల యాదయ్య, కుంభం శ్రీశైలం గౌడ్, దండేటికార్ ప్రసాద్, బాదేపల్లి నిరంజన్ , ముద్దం కృష్ణయ్య, కాశగోని యాదయ్య, మల్లోజు గోపి , సిమర్ల శ్రీను యాదవ్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హాత్ సే హాత్ జోడోయాత్రకు విశేష స్పందన

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో 3వ రోజు హాత్ సే హాత్ జోడో యాత్ర కొనసాగింది. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య చేపడుతున్న యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీ, పాత గుండ్లపల్లి, గుండ్లపల్లిలో ఈ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతి గడపకీ వెళ్లి, ప్రతి మనిషిని కలసి వారికి కేసీఆర్ చేస్తున్న మోసలను వివరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ దగా తీరును చార్జిషీట్ ద్వారా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే పథకాలను, స్థానికంగా ఉన్న సమస్యలను కరపత్రాన్ని రూపొందించి ప్రతి వ్యక్తి వద్దకు చేర్చారు. ప్రజలకు కరపత్రంలో ఉన్న చార్జి షీట్‌ని వివరిస్తూ మాట్లాడారు. రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి చేయలేదని అన్నారు. పంటకు భీమా చెయ్యకపోవడంతో అప్పులో అన్నదాతలు ఉన్నారని తెలిపారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల హామీ ఉష్‌కాకి అయిందన్నారు. ఇంటికో ఉద్యోగం పేరుతో దగా చేసారని, నిరోద్యోగ భృతి ఊసేలేదన్నారు. దళితుడిని సీఎం చేస్తానని, మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి, 10 లక్షల దళిత బంధు పేరుతో దళితులను సీఎం కేసీఆర్ మోసం చేసారని మండిపడ్డారు. కరెంట్, బస్, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి ప్రజలను దోచుకుంటున్న బిఆర్ఎస్ పార్టీకి ఈ సారి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. 2023లో కేసీఆర్‌ను, ఇటు గొంగిడి సునీతను ప్రజలే వారి ఓట్లతో గద్దె దింపుతారని అన్నారు.

# మహిళ ఆత్మహత్యకు ప్రేరేపించిన భర్త, అత్తకు జైలు శిక్ష

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :





యాదగిరిగుట్టలో గ్యార శ్యామల (25) అనే మహిళ ప్రశాంత్‌నగర్‌లోని తన నివాసంలో 21.01.2015న కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మాహత్యాయత్నానికి పాల్పడిగా ఇది గమనించిన స్థానికులు గాంధీనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. దీంతో పోలీసులు మృతురాలి వాగ్మూలం మేరకు మృతురాలి అత్త నర్సమ్మ శారీరకంగా, మానసికంగా వేధించిందని, తల్లి మాటలు విన్న ఆమె భర్త గ్యార శ్రీనివాస్ అనుమానిస్తూ వేధించేవాడని, వారి వేధింపులు తట్టుకోలేక నిప్పటించుకున్నానని వాగ్మూలం ఇచ్చింది. దీంతో యాదగిరిగుట్ట పోలీసుస్టేషన్‌లో కేసు నమొదు చేసి విచారణలో ఐవో ఆధారాలను సేకరించి నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడీకి పంపారు. కాగా ఈ కేసు కొనసాగి 19.04.2023 అనగా బుధవారం ఏఎస్‌జే కోర్టు ఏ1 నిందితుడు గ్యార శ్రీనివాస్, ఏ2 నిందితురాలు నర్సమ్మలను దోషులుగా నిర్ధారించి రూ.1500ల జరిమానా, 4 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విధిచింది. ఈ సందర్భంలో మిర్యాలగూడ 2 టౌన్ పీఎస్ అడిషనల్ పీపీ వద్ద ఐవో ఏ.నర్సింహా, ప్రాసిక్యూటర్ తరుపున పీ.సత్యనారాయణ, సీడీవో ఎం.శంకరయ్య, సుమన్ డ్యూటీ అధికారి వీ.శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు.

# వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

చింతపల్లి19,ఎప్రిల్,ప్రభాతవార్త :



ఐకెపిలో విధులు నిర్వహిస్తున్న వివోఏలనుసెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ చింతపల్లి మండల బుధవారం సమాఖ్య కార్యాలయం ముందు వివోఏలు సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జంగయ్య మాట్లాడుతూ వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని,కనీస వేతనం 26వేలు ఇవ్వాలన్నారు. గత 19 సంవత్సరాలుగా 3,900రూపాయల చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నారని,ఏ ప్రభుత్వం ఆదుకోలేదని అన్నారు. .ప్రస్తుత పరిస్థితులలో పెరిగిన నిత్యావసర వస్తువులతో కుటుంబాలు గడవలేని పరిస్థితిలో వివోఏలుగా పనిచేస్తున్నామని అన్నారు.¯ వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఐడి కార్డులు ఇవ్వాలని ఆరోగ్య భీమా, అర్హత కలిగినవారికి సిసిలుగా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం ప్రధాన కార్యదర్శి నిర్మల, ధనలక్ష్మి, మేఘమాల,కార్మికులు , తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



దేవరకొండ19,ఎప్రిల్,ప్రభాతవార్త :

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీద్రకుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో రాయల్ ఫంక్షన్‌హాల్‌లో రంజాన్ తోఫాను ముస్లీంలకు పంపిణి చేశారు అనంతర్ ఆయన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వమతాల సాంప్రదాయాలకు,ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వాల పాలకులు ముస్లీంలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశారన్నారు.కానీ నేడు ముఖ్యమత్రి కెసిఆర్ ముస్లీం సమాజానికి అండగా ఉంటుందని , వారి ఉన్నతికి అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని , ఆఘనత ముఖ్య మంత్రి కెసిఆర్‌కె దక్కిందన్నారు. పవిత్రమైన రంజాన్ మాసాన్ని పుస్కరించుకుని దుస్తులు పంపిణి చేయడమే కాకుండా ప్రభుత్వం తరుపున ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసింది కేవలం తెలంగాణలోనే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో గోపిరాం. మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపిపి నల్లగాసు జాన్, వైస్ ఎంపిఇప చింతపల్లి సుబాష్, రైతు బందు అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివిఎన్‌రెడ్డి, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, బొడ్డు గోపాల్‌గౌడ్, వాడిత్య దేవేందర్, మహ్మద్ రైస్, తౌఫిక్ ఖాద్రి, ఇలియాస్ పొన్నబోయిన సైదులు, ముడవత్‌జయప్రకాష్ నారాయణ , ఇలియస్ పటేల్, అజిమ్, జనీబాబా, సయ్యద్ అఫ్రోజ్,తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి కార్యక్రమంపై సమీక్ష సమావేశం

తుర్కపల్లి ప్రభాతవార్త:

మన ఊరు మనబడి కార్యక్రమంపై మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ఎంపీపీ భుక్యా సుశీల రవీందర్ నాయక్ అధ్యక్షతన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంఈఓ జంగిటి కృష్ణ, 22 పాఠశాలల ఎస్ఎంసీ చైర్మన్‌లు, హెచ్ఎంలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# మంచి ధాన్యాన్ని తీసుకురండి..మద్దతు ధర పొందండి

త్రిపురారం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త
ప్రభుత్వం ప్రస్తుత యాసంగి సీజన్లో రైతులకు మద్దతు ధర అందించేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలని జిల్లా అదనపు(రెవిన్యూ) కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పిఏసిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు ధాన్యం రాసులను పరిశీలించి రైతులు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి)లతో కలిసి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోని కొన్ని ధాన్యం రాసులలో తాలు, గడ్డి పలు తదితర వ్యర్థాలతో శుభ్రంగా లేవని, అలాంటి ధాన్యం రాసులు ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేసి నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించి నిర్వాహకులకు సహకరించాలన్నారు. రైతులు ధాన్యాన్ని తమ కల్లాల వద్ద ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తరలించి సీరియల్ ప్రకారంగా కాంటాలు వేయించుకోవాలన్నారు. ఇలాంటి చిన్న చిన్న విషయాలపై మిల్లర్లు పేచి పెట్టకుండా ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలన్నారు. ఆయన వెంట తహశీల్దార్ కెసి ప్రమీల, పౌరసరఫరాల నాయబ్ తహశీల్దార్ రామకృష్ణారెడ్డి, ఆర్ఐ ఠాకూర్ సురేందర్‌సింగ్, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులుయాదవ్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వ్యవసాయాధికారిణిగా స్టేపీగ్రాఫ్

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త
మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారిణిగా ఎస్.స్టెపీగ్రాఫ్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లా నుండి బదిలీపై రాగా ఇప్పటి వరకు ఇక్కడ ఏఓగా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి దామరచర్లకు బదిలీపై వెళ్లారు. స్టేపీగ్రాఫ్ మాట్లాడుతూ మండలంలోని రైతుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని, రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారందరికి అందేలా అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. రైతులకు అందుబాటులో ఉంటానని, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల నిర్వాహణ వ్యవసాయాధికారుల పాత్ర కీలమైనందున సంబంధిత ఏఈఒలను సమన్వయం చేసుకుంటూ కేంద్రాల నిర్వహణలో తమవంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో



ఏఈఒలు అ అజ్మారా సైదులు, రమేష్, షఫీ, స్వప్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాలనుండి స్ఫూర్తి పొందాలి - దేశపతి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



సామాన్య నేపధ్యాల నుండి వచ్చి అసామాన్య ప్రతిభాపాటవాలో త్యాగాలతో కొత్త పంథాని సృష్టించిన మణీయుల జవితాలను అధ్యయనం చేసి విద్యార్థులు స్ఫూర్తిని పొంది ముందుకు సాగాలని కవి, వాగ్గేయకారుడు, తెలంగాణ ఉద్యమకారుడు శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మహాత్మాగాంధి విశ్వవిద్యాయంలో ఎస్సీ, ఎస్టీ సెల్, బిసి సెల్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అధ్యక్షతన " మహనీయుల జయంతి ఉత్సవాలు" పేరిట ఏర్పాటు చేసిన డా॥బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, భారత రత్న డా॥బాబా సాహెబ్ అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సమాజాన్ని మానవీకరించే అద్భుత సాధనం అంబేద్కర్ ఇజం అని ఆయన కొనియాడారు. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం మానవ హక్కులు, సామాజిక న్యాయం సూత్రాల ఆధారంగా ఒక సమ్మిళిత సమాజానికై అడుగులు వేయాలని కాంక్షించారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను నేడు నేడు ప్రపంచ విశ్వ విజ్ఞాన మూర్తిగా ప్రపంచవ్యాప్తంగా కీర్తించబడటం మన దేశానికే గర్వకారణమని అన్నారు. కుల సమస్యను పరిష్కరించకుండా ఎవరు నిజమైన దేశభక్తులు కాలేరని అన్నారు. ఆధిపత్య భావజాలాలు, కుల భావజాలాలు జెండర్ సమస్యలను పరిష్కరించిన నాడే భారతదేశం విశిష్టంగా ప్రకటించుకుని వసుదైవ కుటుంబం సాధ్యపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా వారి ప్రసంగంలో సందర్భోచిత పాటలతో విద్యార్థులను అలరించారు. విశ్వవిద్యాలయంలో అర్జించిన జ్ఞానాన్ని సమాజ మార్పు కోసం ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, వక్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో..రంజాన్ తోఫాల పంపిణీ

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త
మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లీం సోదర సోదరీమణులకు బుధవారం ఎన్‌బిఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో సంస్థ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ రంజాన్ తోఫాలు పట్టణంలోని అన్ని వార్డుల్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీంల పవిత్ర మాసం రంజాన్ అని ఈనెలలో చేపట్టే ఉపవాస దీక్షలు అల్లా కృపను పొందవచ్చునన్నారు. పేద ధనిక తారతమ్యం లేకుండా ముస్లీంలు ఆనందోత్సవాల నడుమ రంజాన్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, టిఆర్‌ఎస్‌వి రాష్ట్ర నాయకులు ఎండి షోయబ్, కౌన్సిలర్లు ఉదయ్‌భాస్కర్, భీమ్లానాయక్, ఐల వెంకన్న, నాయకులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, అంజన్‌రాజు, ఖాదర్, పత్తిపాటి నవాబ్, బల్లెం అయోధ్య, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## సోదర భావంతో మెలగాలి - ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త



కుల మతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన దావత్-ఏ-ఇఫ్తార్ విందు లో పాల్గొని మాట్లాడారు. ఇఫ్తార్ విందులు ఐక్యతకు చిహ్నాంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు దోనసపాటి విష్ణుమూర్తి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్ ,చిరుమర్తి యాదయ్య, నాయకులు దూదిమెట్లవెంకటేశ్వర్లు, పుల్లెంల వెంకట్ , నడింపల్లి మహేష్, నాగరాజు, జీనుకల కార్తీక్, షబ్బీర్ హుస్సేన్, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, యాసిన్, చాంద్ పాషా, సమ్మద్, సాదత్ అలీ, మజీద్ నిర్వాహకులు, కుల పెద్దలు, గ్రామ ముస్లిం సోదరులు ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

గోగువారిగూడెం(మిర్యాలగూడరూరల్), ఏప్రిల్ 19 ప్రభాతవార్త
అంధత్వ రహిత తెలంగాణ ధ్యేయంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దాములూరి రంగారావు అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో కంటి సమస్యల నివారణకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాన్ని డాక్టర్ సంజయ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలున్న వయోజనులందూరు పరీక్షలు చేయించకొని ఉచితంగా మందులు, అద్దాలు పొందాలన్నారు. డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ 127 మందికి కంటి పరీక్షలు చేయగా 11మందికి దగ్గరి చూపు అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఇఒ పద్మ, పంచాయతీకార్యదర్శి ధనావత్ చందర్‌నాయక్, అంగన్‌వాడీ టీచర్లు జంగా మల్లేశ్వరి, బంధనకంటి ఝాన్సీ, నాయకులు బొడ్డు సోమలింగం, లక్ష్మణ్‌రావు, సూపర్‌వైజర్ అరుణకుమారి, హెల్త్ అసిస్టెంట్ జ్యోతి, రజనికాంత్, ఆశావర్కర్లు శంకుతుల, భారతి, దుర్గా, అనిత తదితరులు పాల్గొన్నారు

## మీనా ఇంజనీరింగ్ కళాశాల చర్యలు తీసుకోవాలి

### -ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్ అన్నారు. కళాశాలను సందర్శించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కళాశాలలో ఫస్ట్ ఇయర్ చదువుతున్న ఓ విద్యార్థిని రెండు రోజులుగా అ చూకీ లేనప్పటికీ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, విద్యార్థి అ చూకీ తెలుసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిసిటివి కెమెరాలు పనిచేయడం లేదని, కాంపౌండ్‌వాల్ కూడా పకడ్బందీగా లేకపోవడం బాధాకరమన్నారు. కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిలను యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, కళాశాల యాజమాన్యంపై జెఎన్టీయూ, ఐఎసిటిఈలకు ఫిర్యాదు చేస్తామన్నారు. తక్షణమే విద్యార్థిని అచూకీ గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట విద్యార్థి నాయకులు సిపాయి, సురేష్, దినేష్, శివ సందీప్, రమేష్, రాకేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



కంటి సమస్యల నివారణకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను సద్వి నియోగం చేసుకోవాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. మండలంలోని దొంకతండాలో బుధవారం జడ్పిటిసి ధనావత్ భారతి, మండల వైద్యాధికారి డాక్టర్ అర్.శంకర్, సర్పంచ్ ధరావత్ మంగతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అంధత్య రహిత తెలంగాణ ధ్యేయంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలలో కంటి సమస్యలున్న వయోజనులందరూ పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు, అద్దాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మోబాషర్పుద్దీన్, డిఎల్ఒ నాగయ్య, సిహెచ్ఒ తావుఖనాయక్, డిఈఒ కోటేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, ఎఎన్ఎంలు జ్యోతి, అనిత, వైద్యారోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, ప్రభాతవార్త :

ముస్లింల పవిత్ర మాసం రంజాన్ పండుగ సందర్భంగా ఒక్క పొద్దులు ఉన్న ముస్లింలకు బుధవారం డీసీసీ అధ్యక్షులు కంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానికంగా ఉన్న మజీద్‌లో పండ్ల పలహారాలతో స్థానిక శివసాయి ఫంక్షన్‌హాల్‌లో విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు అనిల్‌కుమార్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. తెలంగాణలో కేసిఆర్ ప్రభుత్వం సబ్బండ వర్గాలను, బడుగు బలహీన వర్గాలపై అనేక భారాలు మోపి ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే అన్ని మతాలు హాయిగా, కలిసి మెలిసి సుఖసంతోషాలతో ఉండేవారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజ్, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్, తుమ్మల నర్సయ్య, సామ రాంరెడ్డి, గరిసె రవి, కాసుల వెంకన్న,



కొండూరు సాయి, స్థానిక సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, ముస్లింలు ఎండీ అదిల్‌పాషా, అకిల్‌పాషా, సయ్యద్, హపీజ్, దాదా, ఎస్కే షరీఫ్, ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింలు, కంభం విద్యాసాగర్‌రెడ్డి, పబ్బు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని నాతాళ్ళగూడ గ్రామానికి చెందిన బండారు నర్సింహా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్యఖర్చుల నిమిత్తం పైళ్ళ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వారమల్ల బాలేశ్వర్, ఎంపీటీసీ మేడే నర్సింహులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొట్టోల పార్వతమ్మ, రామనర్సింహా, లింగస్వామి, ఈరమ్మ, వీరమల్లయ్య, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి శూన్యం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

భారతదేశ వ్యాప్తంగా బిజెపి కో హటావో దేశ్ కో బచావో పిలుపును అనుసరించి ఆత్మకూర్ మండలంలో 100 బైకులతో జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సెంటు భూమికి సాగునీరు అందిస్తామని చెప్పిన వాగ్దానం అమలు కాలేదని, ప్రధానమైన గంధమల్ల రిజర్వాయర్ ఆలేరు ప్రాంతానికి సాగునీరు అందించే అవకాశాలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని, 30 సంవత్సరాలుగా రిజర్వాయర్ కోసం సమరవీ పోరాటాలు నిర్వహించమన్నారు. స్థానిక శాసనసభ్యురాలు సునీత మహేందర్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పటికీ భూనాదిగానీ కాల్వ, గంధమల్ల రిజర్వాయర్, సాగునీరు సాధించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఆలేరు



నియోజకవర్గంలో లక్షల ఎకరాల నీరు లేక రైతులు అవస్థలు పడుతున్నారని, ముఖ్యమంత్రి గంధమల్ల బునాదిగాని కాలువలకు సరిపడే నిధులు మంజూరు చేయాలని వెంటనే సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికలలో అధికార పార్టీకి ప్రజలు తగిన మూల్యం చెల్లిస్తారని అన్నారు. ముందుగా ఆత్మకూరు మండల కేంద్రంలో కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బైక్ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు



ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాలకు నీరు అందించాలని, రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని, మండల కేంద్రంలో 100 పడకల హాస్పిటల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు రూ.4వేలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డు మంజూరు చేయాలని, 57 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఆసరా పెన్షన్, ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి రూ.6లక్షలు ఇవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాశికంటి లక్ష్మీ నరసయ్య, మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి, సిపిఐ మండల కార్యదర్శి జల్ది రాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారుపాక వెంకటేష్, రైతు సంఘం నాయకులు జక్క దయాకర్‌రెడ్డి, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు సోలిపురం లింగారెడ్డి, కూరెళ్ల మచ్చగిరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, యాసబుచ్చిరెడ్డి, గాజుల సిద్ధులు, సుంకరి రాములు, సుల్తాన్ పురుషోత్తం, కసరబోయిన సత్తయ్య, కలవల నరసయ్య, సంకపాక కృష్ణయ్య, పంజాల వెంకటేష్, కంబాలపల్లి కృష్ణయ్య, కలవల నరసయ్య, సంకపాక కృష్ణయ్య, పంజాల వెంకటేష్, కంబాలపల్లి కృష్ణయ్య, సుధగాని సోమలక్ష్మి, సోమనబోయిన నరసింహ, భాష పైన చంద్రయ్య, మరిపెల్లి రాములు, సుబ్బరి వెంకటేష్, కంబాలపల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గృహ హింస చట్టం కింద ఏడుగురికి జైలు శిక్ష

వలిగొండ, ప్రభాతవార్త :

వివాహితను చిత్రహింసలకు గురిచేసిన ఏడుగురు వ్యక్తులపై బుధవారం మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1500ల జరిమానాను రామన్నపేట కోర్టు ఏడిఎం విధించింది. పూర్తి వివరాలు మండలంలోని పులిగొల్ల గ్రామానికి చెందిన ఒక వివాహిత తనను అనునిత్యం వేధింపులకు గురిచేయగా స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. మండలంలోని పులిగిల్లకు చెందిన అడ్ల వెంకట్‌రెడ్డి, అడ్ల మల్లారెడ్డి, అడ్ల పెంటమ్మ, అడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కొంతం అనిత, కొంతం యల్లారెడనఇడ, ఆత్మకూరు మండలానికి చెందిన సోలిపురం వెంకట్‌రెడ్డి, సోలిపురం అనితలను దోశులుగా నిర్ధారించి శిక్ష విధించడం జరిగినట్లు ఎస్సై పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.

# తాటిచెట్టుపై నుండి పడి గీతాకార్మికుడికి తీవ్ర గాయాలు

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని వెల్వర్తికి చెందిన గీత కార్మికుడు పరకాల స్వామి వృత్తిలో భాగంగా బుధవారం సాయంత్రం తాటి చెక్కు ఎక్కుతుండగా కాలుజారి చెట్టుపై నుండి కింద పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. అతనిని వెంటనే భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్ తరలించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

# ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ


తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని మాధాపురం గ్రామంలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహాకారంతో మండల కో ఆప్షన్ రహమత్, షరీఫ్ నేతృత్వంలో మాధాపురం గ్రామ ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని బుధవరాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ బమహాదేవుని శ్రీనివాస్, సర్పంచ్ యాటపోషమని, రైతుబంధు మండల కన్వీనర్ కొమ్మిరి శెట్టి నరసింహులు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు జాలిగం కృష్ణ, మండల యూత్ సెక్రటరీ జనరల్ బూసాని వెంకటేష్, ఉపసర్పంచ్ సీతరాజు, వార్డు సభ్యులు సిద్దెంకి మహేష్, మైనార్టీ నాయకులు సర్వర్ పాషా, ముస్లిం మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆసరగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండలంలోని పోతిరెడ్డి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కును ఇంద్రాల సుగుణమ్మ రాజయ్యకి గ్రామ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్, ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరిలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంధమల్ల హరీష్, వార్డు సభ్యులు ఇంద్రాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టును పరామర్శించిన పడాల శ్రీనివాస్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దుగ్యాల రవికుమార్‌కు షుగర్ వ్యాధితో ఎడమ కాలుకు శస్త్ర చికిత్స జరగడంతో ఆయనను బుధవారం బిజెపి రాష్ట్ర నాయకుడు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్ట్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.

# సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మండలంలోని వివిధ సమస్యలపై ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తెలియపరిచిన సమస్యలను పరిష్కరించడంలో మండల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ .. అధికారులకు ఫోన్‌ల ద్వారా సమస్యలు పలు మార్లు వివరించినా కనీస స్పందన కరువైందని సభ్యులు ఎంపీపీ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఉపాధి హామీ కూలీలతో కొందరు అధికార పార్టీ నాయకులు తమ పార్టీకి సంబంధించిన వేదుకలను, కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని సభ్యులు ఆరోపించారు. ఇంచార్జ్ రేషన్ డీలర్‌లతో సరుకులు సకాలంలో అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రెవెన్యూ సభ దృష్టికి తీసుకుని వచ్చారు. సింగారం గ్రామంలో విద్యుత్ లైన్‌లు చెట్లపై వ్రేలాడుతున్నా




ట్రాన్స్ కో అధికారులు స్పందించడం లేదని సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో నిర్వహించే మద్యం బెల్ట్‌షాపుల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో తహసిల్దార్ ఎం.జయమ్మ, ఎంపీడీవో బీ.యాదగిరి, వైస్ ఎంపీపీ బీ.పద్మ, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు డ్రా ద్వారా ఇంటి నెంబర్ల కేటాయింపు

మోటకొండూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ప్లాట్ నెంబర్లు కేటాయింపుపై బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహించి డ్రా ద్వారా 40 మంది లబ్దిదారులకు ఇంటి నెంబర్లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దబోయిన శ్రీలత, ప్రత్యేక అధికారి పరిమళ దేవి, సబ్ రిజిస్టర్ తహసిల్దార్ జ్యోతి, ఆర్ఐ సునీల్‌కుమార్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ నగేష్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండలంలోని శాంతినగర్ కాలనీ(4వ వార్డు) కాలనీ వాసుల అభీష్టం మేరకు సీసీ రోడ్డు పనులను గ్రామసర్పంచ్ జన్నాయికోడె నగేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, వార్డు సభ్యులు యాస విజయ వెంకట్‌రెడ్డి, బండారు సత్యనారాయణ, కోరే మల్లేశం, ఎలిమినేటి మురళి, గ్రామపెద్దలు, అఖిలపక్ష నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, యాస ఇంద్రారెడ్డి, లోడి వెంకటయ్య, రాచమల్ల సత్తయ్య, గజరాజు కాశీనాధ్, మురారిశెట్టి మల్లేశం, పాశం అనంతరెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు, పోతగాని మల్లేశం, ఎలగందుల శ్రీను, పరకాల లింగయ్య, పైళ్ళ బుచ్చిరెడ్డి, రంగ చంద్ర శేఖర్, యువజన సభ్యులు యాస రవి, మెల్గూరి రాజు, చిత్తర్ల అనిల్, యాస సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కి హటావో దేశ్ కి బచావో ఇంటింటికి సిపిఐ గోడ పత్రిక ఆవిష్కరణ

గుండాల ప్రభాతవార్త:

విభజన హామీలను తీర్చకుండా దేశ సమైక్యతను దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం అవలబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామ గ్రామాన వివరించేందుకు సిపిఐ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికలతను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్, బంగారం ధరలను పెంచి సామాన్య, పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని, 2024 సంవత్సరంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు సీపీఐ కార్యకర్తలు సైనికుల పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. వామపక్ష ప్రగతిశీ లౌకిక ప్రజాస్వామిక శక్తులు కూడిన ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ప్రజలను చైతన్యపరిచే పాదయాత్రలో బైకు ర్యాలీలు చేపట్టి గ్రామాల్లో సీపీఐ జెండాను



ప్రజలలోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతల రామచంద్రయ్య, సిపిఐ మండల నాయకులు ఉప్పల కొమురయ్య, కొర్న యోసేపు, రావుల కొలుయాదయ్య, కన్నెబోయిన స్వామి, ఉప్పల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# తిరుగులేని శక్తిగా దూసుకుపోతున్న బీఆర్ఎస్

గుండాల ప్రభాతవార్త:

దేశ రాజకీయాల్లో గులాబీ శకం మొదలైందని, తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ పార్టీ దూసుకుపోతుందని ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పెద్ద పడిశాల గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కార్యకర్తలు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. గులాబీ జెండాతోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని, రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్, కళ్యాణలక్ష్మి, మిషన్ భగీరథ పథకాలు అమలవుతున్నాయని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ బీజేపీ పాలితరాష్ట్రాల్లో మన పథకాలపై చర్చ జరుగుతుండడంతో అక్కడి పాలకుల దృష్టి తెలంగాణ మీదికి మళ్లిందన్నారు. పెద్ద పడిశాల గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ బండెల ప్రమోద్ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి డిసిసిబి చైర్మన్, టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోబన్, మోత్కూర్ మారెకట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, మాజీ ఎంపీపీలు నత్తి లచ్చయ్య, సంగివేణుగోపాల్, మాజీ సర్పంచ్‌లు జంపాల కొమురయ్య, గడ్డం రేణుక దుర్గయ్య, కోడెల యాదగిరి, కొలుకొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమం కోసమే వీడిఎన్ ఫౌండేషన్

## ...ఫౌండేషన్ చైర్మన్ దేవేందర్ నాయక్

చింతపల్లి19,ఏప్రిల్,ప్రభాతవార్త :



నిరుపేదల సంక్షేమం కోసం వీడిఎన్ ఫౌండేషన్ అని నిరంతరం పాటుపడుతుందని ఫౌండేషన్ చైర్మన్ ,దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వాడ్యాదేవేందర్ నాయక్ తెలిపారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని ముస్లీం మైనార్టీ కమ్యూనిటీ భవనంలో 70మంది ముస్లీం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శాంతి ప్రజ్వలిల్లేలా పండుగ జరుపుకోవాలని అన్నారు. దేశ రాజకీయాలను ప్రక్షాళన చేయడానికి బయలుదేరిన కెసిఆర్‌కి బలం ,స్థైర్యం కలిగేలా ప్రార్ధించాలని కోరారు. మండలకేంద్రంలో వివిధ గ్రామాలలో కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజా క్షేత్రంలో ఉండే వీడిఎన్ ఫౌండేషన్ ఆపదలో ఏ వ్యక్తి వచ్చినా ఆదుకోవడానికి అన్నివేళలా ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నట్వగిరి, మైనార్టీ నాయకులు ,కోఆప్షన్ మెంబర్ ఖలీద్, వందనపు ఆంజనేయులు, ఉప్పల యాదయ్య, యాసిన్ బాబా, రమేష్; గంగలి ఫయాజ్, వెంకటయ్య, మదు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ గ్రామపంచాయతీ రికార్డుల స్వాధీనం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మండల పరిధిలోని సికింద్రాబాద్ గ్రామపంచాయతీ రికార్డులను బుధవారం ఎంపీఓ కిషన్ స్వాధీనం చేసుకుని సర్పంచ్ పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు. సికింద్రాబాద్ సర్పంచ్ పామిశెట్టి మేరీ గ్రామపంచాయతీ వాస్తవ రికార్డులను అవకతవకలపై



పరిశీలించి పూర్తి విచారణ జరిపించాలని ప్రజాధనం దుర్వినియోగం కాకుండా దుర్వినియోగం అయిన నిధులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యుడు బంధనాదం సురేష్ మార్చి 21న జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి ఫిర్యాదు చేశారు. సర్పంచ్ ఇంటి పన్ను నల్ల బిల్లులు వసూలు చేసి ఎస్‌టిఒలో జమ చేయడం లేదని, గ్రామంలో కొత్తగా పౌల్ట్రీ ఫార్మ్ నిర్మాణానికి సరనంపచన కార్యదర్శి తప్పుడు తీర్మానం ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బుధవారం ఎంపీఓ కిషన్ గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకుని ఆ రికార్డులను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు.

# ఎంపీటీసీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:

రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని స్థానిక ఎంపీటీసీ ఊరుకొండ జానకమ్మ రాదాకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని బిలాల్ మజీద్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లింల పవిత్ర మాసం రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, షేక్ రహిమాన్, బాల సైదులు, షేక్



సైదులు, ఉస్మాన్, లతీఫ్, గులాం, హుస్సేన్, అలీ సాబ్, సయ్యద్, నజీర్, పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పాదయాత్ర జయప్రదం చేయండి

*చండూరు,19ఎప్రిల్,ప్రభాతవార్త :*
నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధికై ,జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను తక్షణమే పూర్తిచేసి మునుగోడు నియోజకవర్గానికి నీరందించాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు.బుధవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదవ నరసింహాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటినుండి మే 5వరకు మునుగోడు నియోజకవర్గంలో చేపట్టనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ నాటినుండి నేటివరకుపేద ప్రజల అభ్యున్నతికోసం పాటు పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణానదిలో తెలంగాణకు వాటా తేల్చకుండా కాలయాపన చేస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం ఉన్న పేదలందరికి ఇంటి నిర్మాణానికి 5లక్షలు, రైతులకు రుణమాఫీ, అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలానికి 30 పడకల ఆసుపత్రి , నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మునుగోడు




నియోజకవర్గంలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారంకోసం సిపిఐ పాదయాత్రకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, చండూరు పట్టణ కార్యదర్శి దోటి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాక్‌స్టార్స్ డ్యాన్స్ అకాడమీ సమ్మర్ క్యాంప్

*చింతపల్లి19,ఎప్రిల్,ప్రభాతవార్త :*



చింతపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ దగ్గర గల కమిటీ హాల్‌లో రాక్‌స్టార్స్ డ్యాన్స్ అకాడమీవారు ఎప్రిల్ 25నుండి సమ్మర్ క్యాంపు నిర్వహించనున్నట్లు డాన్స్ మాస్టర్‌లు మను, చిన్న తెలిపారు.ఈ క్యాంపులో పిల్లలకు డ్యాన్స్ క్లాసెస్‌తో పాటు బేసిక్ మ్యాథ్స్. స్పోకెన్ ఇంగ్లీష్, కరాటేలో కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ,సమ్మర్‌లో పిల్లలకు విద్యాబోధనతో పాటు ఆటపాటలతో అలరిస్తామని తెలిపారు.

# ఐదు దశాబ్దాల సమస్యలు పరిష్కారం

## - పట్టణాలతో సమానంగా గ్రామాల అభివృద్ధి
## -ప్రతి గ్రామంలో రూ.15 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పనులు
## - సర్వమత సంక్షేమమే లక్ష్యం

*నేరేడుచర్లటౌన్(రూరల్) ఏప్రిల్ 19 ప్రభాతవార్త*
హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గత ఐదు దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కరిస్తున్నట్లు హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆయన బుధవారం సాయంత్రం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో రూ.2 కోట్ల 87 లక్షలతో నిర్మించనున్న నేరేడుచర్ల- దాచారం రోడ్డు నిర్మాణానికి, రూ.42 లక్షలతో నిర్మించనున్న వంతెన నిర్మాణానికి, రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేసి అనంతరం నేరేడుచర్ల టౌన్‌హాల్‌లో నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల ఇఫ్తార్ విందులో పాల్గొని తోఫాలు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా పెంచికల్‌దిన్న గ్రామప్రజలకు తీరని కోరిక మూడు సంవత్సరాలలో రూ.8 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో గ్రామాలను పట్టణాలతో సమానంగా అభివృద్ధి చేస్తున్నట్లు, ప్రతి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమంతో సుమారు రూ.15 కోట్ల పనులు చేపట్టినట్లు వివరించారు. నియోజకవర్గవ్యాప్తంగా మూడు సంవత్సరాలలో రూ.3,500 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టి వాగ్దానం చేసిన పనులన్నీ ఇప్పటికే దాదాపు పూర్తి చేసినట్లు, రానున్న మూడునెలల్లో మిగిలిన పనులు పూర్తి చేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్ది అభివృద్ధి, సంక్షేమంలో తిరుగు లేకుండా చేయడమే లక్ష్యమన్నారు. గత పాలకులు నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వమత సమానత్వం ల క్ష్యంతో పని చేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు స్థానిక కబరస్తాన్, ఈద్గా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో నేరేడుచర్ల



మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు,వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, ఎంపిపి లకుమళ్ళ జ్యోతిభిక్షం, వైస్ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, రైతుసమన్వయ సమితి మండల కో ఆర్డినెటర్ కొణతం సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, చెరువుసంఘం చై ర్మన్ యామిని వీరయ్య, సహకార సంఘ చైర్మన్లు అనంతు శ్రీనివాస్‌గౌడ్, శాఖమూరి శ్రీకాంత్, గ్రంధాలయ అ భివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, సర్పంచ్‌లు సుంకర వాణి శ్రీరామ్మూర్తి, పల్లెపంగ నాగరాజు, పట్టణ, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి పెదసైదులు, లింగయ్య, తహసిల్దార్లు సరిత, కార్తీక్, శ్రీ దేవి, వల్లంశెట్ల రమేష్‌బాబు, అంజిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, గంట సైదులు, రూపాని ఉదయ్, కొ మ్మరాజు వెంకట్, బుడిగె నాగరాజు, కొమ్మరాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలి

*దేవరకొండ19,ఎప్రిల్,ప్రభాతవార్త :*



ఐకెపి వివోఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండ మండల సమాఖ్య కార్యాలయం ముందు వివోఏల 3వ రోజు సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూవివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని,కనీస వేతనం 26వేలు ఇవ్వాలన్నారు. గత 19సంవత్సరాలుగా అనేక కష్టనష్టాలకోర్చి 3,900వేతనంతో పనిచేస్తున్నారని అన్నారు. సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని ఆరోగ్య భీమా, అర్హత కలిగినవారికి సిసిలుగా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. వివోఏల సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, వివోఏలు మల్లీశ్వరి, జంగమ్మ, స్వప్న, లింగమ్మ, దశరథ, నగేష్, రామదాస్, నిరంజన్‌రెడ్డి, చెన్నయ్య,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కొర్ర రవి నాయక్ మృతి బాధాకరం

*దేవరకొండ19,ఎప్రిల్,ప్రభాతవార్త :*



దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామం, కొర్ర తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొర్ర రవి నాయక్ మృతి బాధాకరం అని దేవరకొండ మాజి శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందిన కొర్ర వినోద్ ఇరువురు సోదరులు. బుధవారం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఇరు కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ,పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి లక్ష రూపాయలు ఒక్కో కుటుంబానికి 50వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తానని ప్రకటించారు. ఆయన వెంట టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిరాజ్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, చందంపేట ఎంపిపి పార్వతి చందునాయక్, స్థానిక ఎంపిటిసి కొర్ర గౌతమి రాంసింగ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సీనియర్ నాయకులు పాపానాయక్, సాదిక్, మైనంపల్లి మాజి సర్పంచ్ కొర్ర పాండు నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాలు, యువజన కాంగ్రెస్ నాయకులు సాయి రాథోడ్,తదితరులు ఉన్నారు.

# సేవ చేయడం అభినందనీయంః ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 19ః*
సేవ చేయడం అభినందనీయమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీలోని అక్షర కిరణం మానసిక వికలాంగుల ఆనంద నిలయంలో నిర్వహించిన ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అక్షర కిరణం మానసిక వికలాంగుల ఆనంద నిలయం హాలియాలో ఏర్పాటు చేసి దిగ్విజయంగా మదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వాహకులు మేదరి కిరణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈసంస్థకు పూర్తి సహాయ సహకారాలను అందిస్తామన్నారు. అదే విధంగా ఈసంస్థకు సహాయ సహకారాలు అందించే దాతలను అభినందించారు. అనంతరం వికలాంగులను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, జిల్లా కౌన్సిలర్ల చైర్మన్ వర్ర వెంకటరెడ్డి, అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం, వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసన, చల్లా మట్టారెడ్డి, మాతంగి కాశయ్య,




కంపసాటి గంగాభవాని, ఆర్యవైశ్య సంఘం నాయకులు శోభన్‌బాబు, జలీల్, షరీఫ్, జానీ, మానసిక వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలిః ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త.*

ఏప్రిల్ 19ః రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ 2వ వార్డు ఇబ్రహీంపేట స్టేజీ వద్ద పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మన రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, పాక్స్ చైర్మన్ రిక్కల మధుసూధన్‌రెడ్డి, కౌన్సిలర్లు యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, నల్లబోతు వెంకటయ్య, మండల అద్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, చాపల సైదులు, ఉడుతూరి నర్సింహారెడ్డి, అవుల నాసర్‌రెడ్డి, గుంటుక ధనలక్ష్మి, నల్లబోతు వెంకటయ్య, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, సురభి రాంబాబు, సైదాచారి, కొంగరి రమణయ్య,



రావులపాటి ఎల్లయ్య, రెడ్డిపల్లి జానకిరాములు, గోపిశెట్టి సైదులు, నల్లబోతు కొండలు, నాదెండ్ల వెంకటేశ్వర్లు, లింగయ్య, శ్రీరాములు, నర్సింహా, సైదులు, చంద్రయ్య, సత్యం, అన్వర్, అవుల లింగయ్య, పాక్స్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎల్‌పీ నేత జానారెడ్డిని కలిసిన అనుముల మండల కాంగ్రెస్ నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 19ః*

ఇటీవల స్టంట్ వేయించుకొని మొదటి సారి నాగార్జునసాగర్‌లోని నివాసానికి వచ్చిన మాజీ సీఎల్‌పీ నేత, ఏఐసీసీ సభ్యులు కుందూరు జానారెడ్డిని అనుముల మండల పట్టణ, అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, కుందూరు వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో నాయకులు నాగార్జునసాగర్‌లో బుధవారం కలిశారు. ఈసందర్భంగా జానారెడ్డిని ఆరోగ్య విషయాలను తెలుసుకొని త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల కృష్ణ, పట్టణ ఉపాధ్యాక్షులు నామని సుధాకర్, జటావత్ చందునాయక్, జూపల్లి శ్రీనివాస్, కుందూరు రాజేందర్‌రెడ్డి, పిల్లి అంజనేయులు, యడవల్లి సోమశేఖర్, కోట నాగిరెడ్డి,



పాండునాయక్, నకిరేకంటి సైదులు, సర్ధార్‌నాయక, నాగేంద్రనాయక్, రాజు, సపావత్ పాండునాయక్, గౌని సుధారాణి, బాలునాయక్, రవియాదవ్, నాగేందర్‌నాయక్, డాక్టర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల వల్ల స్నేహా సంబంధాలు మెరుగవుతాయి

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 19ః*

క్రీడల వల్ల స్నేహా సంబంధాలు మెరుగవుతాయని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా రఘువీర్ యూత్ అనుముల వారి అధ్వర్యంలో అనుముల గ్రామంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగి క్రీడా పోటీల్లో మొదటి బహుమతి 25,116 తుంగతూర్తి, రెండవ బహుమతి 20,116 గర్నెకుంట, మూడవ బహుతమి 15,116 అనుముల, నాల్గవ బహుమతి 10,116 పోతునూరు ఐదవ బహుమతి 6,116 బసిరెడ్డిపల్లి, ఖరో బహుమతి 5,116 హజారీగూడె గ్రామాలు గెలుపొందగా వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అనుముల మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు పిల్లి చంద్రకళ అంజనేయులు, తక్కెళ్లపల్లి ఎల్లమ్మ, దేపావతన ప్రసాద్‌నాయక్, కందూరు శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, తక్కెల్లపల్లి



సైదులు , మజ్జిగపు అశోక్‌రెడ్డి, గోలి జగన్మోహన్‌రెడ్డి, కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, యడవల్లి రంజిత్‌కుమార్, సింగారపు నగేస్, లింగంపల్లి హనుమంతు, కొమ్ము శంకర్, తక్కెళ్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ



*కట్టంగూర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

మండలకేంద్రానికి చెందిన అంతటి సాయిలుగౌడ్ మృతిచెందడంతో బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే చిరుమర్తి వెంట జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ,చౌగోని జనార్ధన్‌గౌడ్, పెద్ది బాలనర్సింహగౌడ్, నిమ్మల సత్యనారాయణ, అంతటి శ్రీనివాస్, పొడిచేటి సైదులు, అంతటి నగేష్, బొల్లెద్దు యాదయ్య, యర్కల నాగరాజు, అంతటి యాదయ్య, అంతటి అంజయ్య తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*కట్టంగూర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలపరిధిలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ దాచేపల్లి విజయ్‌కుమార్ అందించిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా మాచవరం మండలంలోని పిల్లుట్లకు చెందిన కొప్పుల మంగిరెడ్డి (45) నకిరేకల్ పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీలో నివాసం ఉంటూ వ్యాపారం నిర్వహిస్తుండేవాడు. అయితే వ్యాపార పనుల నిమిత్తం బుధవారం ఉదయం నకిరేకల్ నుంచి కట్టంగూర్ వైపునకు ద్విచక్రవాహనంపై మంగిరెడ్డి ప్రయాణిస్తుండగా అయిటిపాముల గ్రామశివారులోని కాటన్‌మిల్లు సమీపంలోనికి వచ్చే సరికి విజయవాడ నుంచి హైద్రాబాద్ వైపునకు వెళ్తున్న కారు మంగిరెడ్డి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుకవైపు నుంచి అతివేగంగా ఢీకొట్టింది. దీంతో మంగిరెడ్డి బైక్‌పై నుంచి రోడ్డుమీద పడి తీవ్రంగా గాయపడగా 108కు సమాచారం అందించడంతో అంబులెన్స్‌లో నార్కట్‌పల్లి సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. కామినేనిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. ఈమేరకు మృతుని భార్య కొప్పుల హైందవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 19ః*



అగ్నిమాపక వారోత్సవాలలో బాగంగా బుధవారం హాలియాలోని అచ్చిరెడ్డి థియేటర్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా హాలియా అగ్నిమాపక అధికారి యుగేందర్ అగ్ని ప్రమాదాల జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుకోకుండా అగ్ని ప్రమాదాలు సంబవిస్తే తీసుకోవాల్సిన చర్యలు గురించి తెలియజేశారు. అదే విధంగా ఎప్పుడైన అగ్ని ప్రమాదం జరిగే వెంటనే 101కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది శంకర్, శ్రీనివాస్, నాగుల్‌మీర, జలంధర్, రాహుల్‌రెడ్డి, థియేటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం అరబెట్టకూడదు

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 19ః*



రైతులు రోడ్లపై ధాన్యం అరబెట్టడం వల్ల వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారని హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్ రైతులకు సూచించారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట స్టేజీ వద్ద పలువురు రైతులు ధాన్యాన్ని రోడ్డు వెంట అరబోయడంతో వాటిని పరిశీలించి ఇబ్రహీంపేట స్టేజీ వద్ద మూలమలుపు ఉన్నదని గతంలో కూడా ఇక్కడ అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాని రైతులు ఎవరూ కూడా తమ ధాన్యాలను రోడ్డుపై అరబోయవద్దన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



*కట్టంగూర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*

అన్నివర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గుగులోతు దేశ్యానాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం సరఫరా చేసే దుస్తుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల పండుగలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండల తహశీల్దార్ గుగులోతు దేశ్యానాయక్, కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాష, ఎంపిటిసిలు ఎడ్ల పురుషోత్తంరెడ్డి, నాయకులు మల్లెబోయిన కృష్ణ, బెల్లి సుధాకర్, పెద్ది బాలనర్సింహగౌడ్, చౌగోని నాగరాజు, రేఖల బిక్షం, జహంగీర్, స్లిమ్ పాల్గొన్నారు.

# బిఎల్ఆర్ జోడోయాత్రకు అపూర్వ స్పందన

## కాంగ్రెస్‌తోనూ అభివృద్ధి సాధ్యం..

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ కార్యకర్తలను చైతన్యపర్చేందుకు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ అధ్వర్యంలో 12వ రోజు 2వ విడత హాత్‌సే..హాత్ జోడోయాత్రంలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని బాలుబాయితండాలోబుధవారం ప్రారంభమై రాయినిపాలెం మీదుగా ముల్కలకాలువ గ్రామానికి చేరుకుంది. జోడోయాత్ర కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) పాల్గొనగా ప్రజలు కోలాటాలు, డప్పులు, మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా పార్టీ శ్రేణులు అందించే ప్రోత్సాహంతో ప్రజలు నీరాజనాలు పలికారు.



ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టితే సహించేది లేదని, అధికారపార్టీ బెదిరింపులకు భయపడమని, పార్టీ



కార్యకర్తలకు బిఎల్ఆర్ బ్రదర్స్ ఎల్లావేళల అండగా ఉంటారన్నారన్నారు. ఇందిరమ్మ రాజ్యస్థాపనకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరు అండగా ఉండాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ హయంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, చిలుకూరి బాలు, ఇంద్రకుమార్, మాజీఎంపిపి జిందా, సారెడ్డి శంకర్‌రెడ్డి, సర్పంచ్ పద్మలాల్, భూక్య కోటేష్, హుస్నా, భూక్య రాజు, సైదా, రాగ్య, మాజీ మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ బసవయ్యగౌడ్, పోలగాని వెంకటేష్‌గౌడ్, రాములు, రాగిరెడ్డి మోహన్‌రెడ్డి, కస్తూరి భాస్కర్, చిలకల శ్రీను, ఉపసర్పంచ్ నాగలక్ష్మి, ముల్కలకాలువ గౌరవ అధ్యక్షులు కుర్రా వెంకన్నయాదవ్, జోష్, జాని, గంగయ్యయాదవ్, బొడ్డు వెంకన్న, గురువయ్య, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త




వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం జగిని వారు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా పేర్కొన్నారు. జగిని టెక్స్‌టైల్స్, జగిని డెంటల్ కేర్ సంస్థల ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. జగిని సంస్థల అధినేత జగిని వెంకన్న నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమన్నారు. వేసవిలే చలివేంద్రాల ఏర్పాటుతో పాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతూ పట్టణ ప్రజల మన్ననలు అందుకుంటున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో జగిని సంస్థల అధినేత జగిని వెంకన్న, డాక్టర్ జగిని ఆదిత్య, ఆర్‌టిసి డిఎం, సిఐ రవి, రవీందర్‌రెడ్డి, కిషోర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిరక్షణకై ఉద్యమిద్దాం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:


యాదగిరిగుట్ట భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జాతీయ, రాష్ట్ర పిలుపులు భాగంగా బుధవారం యాదగిరిగుట్ట మండల పార్టీ ఆధ్వర్యంలో కాచారం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, విప్లవ వీరుడు భగత్‌సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి రెండవ రోజు మోటార్ సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మలు సంయుక్తంగా మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ హక్కుల సాధనకే ఉద్యమించాలని జాతీయ పార్టీ ఇచ్చిన పిలుపు భాగంగా ప్రజా చైతన్య యాత్ర మోటార్ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. విదేశాలలో ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి నిరుపేద కుటుంబ బ్యాంక్ ఖాతాలో రూ.15లక్షలు జమ చేస్తానని, అధికారంలో వచ్చిన నరేంద్ర మోడీ కనీసం 15 పైసలు కూడా జమ చేయకపోగా బ్యాంకు రుణాలు ఎగ్గొడుతున్న బడా బాబులు వీరి ప్రభుత్వంలోనే విదేశాలకు పారిపోతున్నారని అన్నారు. మతం పేరుతో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ పాస్టిస్ పాలనలో ఆర్థిక రాజకీయ సామాజిక స్వేచ్ఛ లేకుండా పోయి పౌర హక్కులను కాలరాస్తూ లౌకిక వ్యవస్థను విధ్వంసం చేయడానికి పాల్ప డుతున్నారన్నారు. అందుకే ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాదం హింసలకు పాల్పడుతుందని బిజెపి కో హటావో దేశ్ కి బచావో నినాదంతో ఎర్రజెండా ప్రజలను చైతన్యం చేస్తుందన్నారు. విభజన హామీలను అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను బిజెపి ప్రభుత్వం మోసం చేస్తున్నారని, గంలో ఎన్నడు లేని విధంగా నేడు ధరలు పెరగడం వలన సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుంటే, రాష్ట్రంలో కేసీఆర్ ఆర్టీసీ ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు, అర్హులందరికి రేషన్ కార్డులు, పెన్షన్లు నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, రైతు పంటలకు భీమా, సబ్సిడీతో ఎరువులు, పంట రుణమాఫీ వీటి కొరకై భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమిస్తుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు శ్రీధర్, మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు, మండల సహాయ కార్యదర్శి కల్లపల్లి మహేందర్, పేరబోయిన మహేందర్, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారి, ఆరె పుష్ప, గోపగాని రాజు, నాయకులు ఇంజా హేమలత, మాటూరు మల్లయ్య, బోధ స్వామి, బోడ నరసయ్య, బద్రి సత్యనారాయణ, రాజు, స్వామి, కుమార్ పాల్గొన్నారు.

## నాటారు... నరికారు

నూతనకల్ 19 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోతుందని పర్యావరణ పరిరక్షణ కొరకై రాష్ట్ర ప్రభుత్వం కోట్ల డబ్బులు వెచ్చించి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొక్కలు నాటిన రెండు మూడు సంవత్సరాలు పూర్తి కాగానే ఆ మొక్కలను నరికి వేస్తున్నా వాటి రక్షణ కొరకు బాధ్యత వహించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయంగా మారింది. రక్షణ వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఆ మొక్కలు నాటడం ఎందుకు చేసిన పనిని నిర్వీర్యం చేయడం ఎందుకని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ మొక్కలు నరికివేత మండల కేంద్రం నుండి ఎర్రపహాడ్ ఎక్స్ రోడ్డు వరకు సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి ఉండగా వాటిని ఏలాంటి అనుమతులు లేకుండా విద్యుత్‌శాఖ వారు నరికి వేశారు. పర్యావరణ పరిరక్షణకై నాటిన మొక్కలను ఏలాంటి అనుమతుల్లేకుండా నరికి వేయడం ఏంటని చూపరులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శి శర్మను మొక్కల నరికివేత విషయంపై వివరణ కోరగా మా గ్రామపంచాయతీ నుండి ఏలాంటి అనుమతులు విద్యుత్‌శాఖ వారు తీసుకోలేదని వారు మాకు తెలియకుండానే మొక్కలను నరికి వేయడం జరిగిందని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్తామని తెలిపారు.

## ఆపరేషన్ థియేటర్‌ను దగ్ధం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

నకిరేకల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:



30 పడకల ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘటన జరిగినట్లు అనుమానిస్తున్న ఆసుపత్రి సిబ్బంది, పోలీసులు ప్రమాదం జరిగినప్పుడు థియేటర్‌లో రెండు ఆక్సీజన్ సిలిండర్లు ఉన్నాయి. మంటలు అధికమై ఇవి పేలి ఉంటే ఒత్తిడి దాటికి పాతబడిన ఆసుపత్రి భవనానికి ముప్పు వాటిల్లేదనే అభిప్రాయాలున్నాయి. థియేటర్‌కు సమీపంలోనే మెటర్నటీ, పురుషుల వార్డులు ఉన్నాయి. ఈ వార్డులో 25 మందికి పైగా రోగులు ఇన్పేషంట్లు ఉన్నారు. రాత్రి 12 గంటల వరకు ఆపరేషన్ థియేటర్‌లో డెలివరీ ఆపరేషన్లు జరిగాయని ఆసుపత్రి సూపరిండెంటెండ్ డా.జి. శ్రీనాథనాయుడు తెలిపారు. 2.30 గంటల సమయంలో థియేటర్‌లో మంటలు వస్తున్నాయని సిబ్బంది సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి ఆర్పేందుకు చర్యలు చేపట్టామన్నారు. థియేటర్ వెనుక వైపు కిటికి అద్దాలు పగులగొట్టి ఎండు గడ్డి, కాగితాలను లోపల వేసి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించిన గుర్తులున్నాయి. ఈ ఘటనలో ఏసి యంత్రం, బాయిల్ ఆపరేటర్ యూనిట్, నాలుగు సెట్ల శస్త్రచికిత్సల పరికరాలు, బిపి ఆపరేటర్ కాలిపోయాయి. రూ. 2లక్షల వరకు ఆస్త నష్టమైందని అంచనా వేశారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామని సూపరిండెంటెండ్ శ్రీనాథ్ నాయుడు తెలిపారు. డాక్టర్లు డిసిహెచ్ఎస్ డా. డి మాత్రు, సిఐ రాఘవరావు, ఎస్సై గోపికృష్ణ సందర్శించారు. కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## సీఎం దత్తత గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన

భువనగిరి, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలనలో భాగంగా హెల్త్ సబ్ సెంటర్, మూడు అంగన్‌వాడీ కేంద్ర భవనాలు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల భవన నిర్మాణాలు ప్రారంభించుటకు సన్నాహాక కార్యక్రమాలను యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ థివారీ పర్యవేక్షణ చేపట్టారు. హెల్త్ సబ్ సెంటర్, ఒక అంగన్‌వాడీ కేంద్రాన్ని కొండాపూర్ రోడ్డులో గల గతంలో తొలగించిన హాస్టల్ స్థలంలో నిర్మాణం చేపట్టుటకు నిర్ణయించారు. ఇట్టి పనులను టీఎస్‌డబ్ల్యూ ఈఐడీసీ డీఈ శివకుమార్‌ను పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామ పరిధిలో గల రామ్‌శెట్టిపల్లిలో గతంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, అదే స్థలంలో నూతన భవనం నిర్మించాలని పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లును వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. డీపీవో సునంద, ఎస్సీ కార్పొరేషన్ డీఈ, మండల ప్రత్యేకాధికారి జినుకల శ్యాంసుందర్, డీఎం అండ్ హెచ్‌వో మల్లికార్జున్‌రావు, డిప్యూటీ డీఎం హెచ్‌వో శిల్పిని, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ గిరిధర్, సెక్టోరల్ ఆఫీసర్ అండాలు, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, ఎంపీడీవో మానే ఉమాదేవీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు సుధీర్‌రెడ్డి, ఏఈ తులసీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ప్రభుత్వరంగ సంస్థలకు ప్రయివేట్ వారికి ధారదత్తం

<u>*డిండి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*</u>

దేశంలో ఉన్నటువంటి సంపదను మోడీ ప్రభుత్వం అంబానీ, ఆదానీలకు అప్పజెప్పి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెడుతూ ప్రజావ్యతిరేక పాలనకు అవలంభిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు పల్లా నర్సింహారెడ్డి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్యనాయక్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం 4వ,రోజు మోడీ హటావో దేశ్ కీ భచావో నినాదంతో సాగిన ప్రచార యాత్ర ఎర్రారం,సోమ్లాతండా,జాల్ తండా, కే.గౌరారం, గోనబోయినపల్లి, ప్రతాప్ నగర్,బొగ్గులదోన,జేత్య తండా,కల్యాతండా,గోనకోల్ గ్రామాల్లో ఇంటింటి ప్రచార యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రధాని నాయకత్వంలో 1000రూపాయల నోట్లను రద్దుచేసి నూతనంగా ముద్రించిన 2000 నోట్లు ప్రారంభించిన కొంతకాలం మాత్రమే ప్రజల్లో ఉన్నాయని 2000నోట్లు కనుమరుగయ్యాయని ప్రస్తుతం రాజకీయ నేతల, బీజేపీ పెట్టుబడిదారుల బ్యాంకుల్లో బీరువాల్లో 2000 నోట్లు మూలుగుతున్నాయని, ఎన్నికల సమయంలో ఖర్చు పెట్టేందుకు వీలుగా ఉంటుందని 2000 నోట్ల చలామణి లేకుండా కేంద్ర ప్రభుత్వం రాజకీయ నేతల వద్ద ఉంచేందుకు పుట్టలో భాగమే 2000 నోట్ల ముద్ర నాని అన్నారు. ఎల్ఐసి లాంటి లాభాల్లో ఉన్నటువంటి సంస్థలను ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పని బిఎస్ఎన్ఎల్ విమానయానం నౌకాయానం పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు కుట్టపురితంగా బిజెపి మోడీ ప్రభుత్వం వివరిస్తుందన్నారు.ఎంతో లాభాల్లో ఉన్నటువంటి ఎస్బిహెచ్ ఆంధ్ర బ్యాంక్ లాంటి బ్యాంకులను నష్టాల్లో ఉన్నటువంటి పనికి పనికిమాలిన, దివాళా తీసిన బ్యాంకుల్లో విలీనం చేశారని ఎస్బిహెచ్ ఆంధ్ర బ్యాంకులు కనుమరుగయ్యాయన్నారు. ఇతర రాష్ట్రాల్లో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఎమ్మెల్యేలు మాట్లాడితే ఈ డి, సి బి ఐ మోడీ జేబు సంస్థలను పంపి భయభ్రాంతులను గురిచేసి పార్టీలో చేర్చుకుంటున్నారని అన్నారు. బిజెపి ఎతర రాష్ట్రాల్లో పడగొట్టేందుకు గవర్నర్ వ్యవస్థ తీసుకురావడానికి బీజేపీ రాజకీయ నాయకులుగా మారారని అన్నారు. దేశంలో ఇతర ఏ పార్టీ లేదని బిజెపి మాత్రమే దేశంలో ఉందని ఇతర రాష్ట్రాల్లో ఒకటి రెండు సీట్లు గెలిచిన వారితో కలువుకొని బిజెపి ప్రభుత్వమని టీవీల్లో ప్రకటనలు వేయించుకుంటున్నారని అన్నారు ఏదేమైనా ప్రజా కార్మిక రైతు విద్యార్థి ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని సాధనంపాలని పిలుపునిచ్చారు.తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు పరచని బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు.ఈప్రచార కార్యక్రమంలో సిపిఐ నాయకులు బొడ్డుపల్లి వెంకట రమణ,ఎండి. మైనోద్దీన్, తూం బుచ్చిరెడ్డి,మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, బొల్లె శైలేష్,తిప్పర్తి విజేందర్ రెడ్డి,వలమల ఆంజనేయులు,నూనె రామస్వామి,బొడ్డుపల్లి రవీంద్ర శర్మ,నూనె వెంకటేశ్వర్లు,సోమిడి శ్రీనయ్య,వెంకట్‌రెడ్డి,వడ్యా గణేష్,శ్రీనివాస్‌రెడ్డి,బాబా,వినయ్ పాల్గొన్నారు.



# మైనార్టీ సంక్షేమానికి సర్కారు ప్రాధాన్యం

<u>*కొండమల్లేపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*</u>

మైనార్టీ సంక్షేమానికి బిఆర్ఎస్ సర్కార్ ప్రాధాన్యం ఇస్తుందని దేవరకొండ ఎంఎల్ఎ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని మదీన మసీదులో 175మంది ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని పండుగలకు ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. బతుకమ్మ, క్రిస్మస్; రంజాన్ పండుగలకు పేదలకు కానుకలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను సోదరభావంతో శాంతిసంతోషాలతో జరుపుకోవాలని ముందస్తు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, పసునూరి యుగేందర్ రెడ్డి, తహశీల్దార్ మహేందర్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, గంధం సురేష్, టివిఎన్ రెడ్డి, కొడిదాల వెంకటయ్య, జనార్ధన్, ముస్లిం మతపెద్దలు నజీర్ మౌలానా, ఎండి సలాం, ఎండి గౌస్, ముజీబ్, శూఖూర్, అలీం పాల్గొన్నారు.



# ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలి

<u>*చండూరు,19ఎప్రిల్,ప్రభాతవార్త :*</u>

ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం,సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు. బుధవారం ఐకెప వివోఏల నిరవదిక సమ్మె 3వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సిపిఎం చండూరు మండల కమిటి తరుపున సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివోఏలను ఆన్‌లైన్ పేరుతో అధికంగా పనులను చేయిస్తున్నారని, వారికి తగిన ప్రాముఖ్యం ఇవ్వడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. గత 19సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని,కనీస వేతనం 26వేలు ఇవ్వాలని అన్నారు. అదేవిదంగా భీమా సౌకర్యం కల్పించాలని,గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని, వేతనాలు నేరుగా వివోఏల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వివోఏల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు పి.యాదగిరి, మానుక అహల్య, పెండ్యాల లలిత, మిట్టపల్లి అరుణ, లెంకల రాణి, బోయపల్లి అమృత, దొంతగోని శశికళ, జక్కలి యాదమ్మ,ఇడెం పుష్ప కుమారి, మాదగోని అరుణ, పాల్వాయి లక్ష్మి, సుగుణ , జట్టి పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



<u>*కట్టంగూర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*</u>

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇస్లాయిల్‌పల్లి సర్పంచి పులిగిల్ల అంజయ్య పేర్కొన్నారు. బుధవారం జరిగిన కంటి వెలుగు కార ్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు.ఈ కార ్యక్రమంలో డాక్టర్, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వేదాసు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

<u>*కట్టంగూర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*</u>



సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలోని మజీద్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు.ఈసందర్భంగా వేదాసు వెంకయ్య మాట్లాడుతూ కా ంగ్రెస్‌పార్టీ హయాంలోనే ముస్లింలకు అన్నివిధాలుగా మేలు జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, గద్దపాటి రాములు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్‌రెడ్డి, యర్కల లక్ష్మీనారాయణగౌడ్, బుర్రి శంకర్, కాపుగంటి గోపి, చెరుకు రామన్న, పొడిచేటి శ్రీకాంత్, చిత్తలూరి లక్ష్మీకాంత్, ఆకుల వెంకన్న, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బోరు ఏర్పాటు చేయడం అభినందనీయం

<u>*కొండమల్లేపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*</u>



బోరు ఏర్పాటు చేసి తండా వాసులకు నీటి దాహార్తిని తీర్చడం అభినందనీయమని వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని దేవరోనితండా పంచాయితీలో ఎంపిపి సొంత నిధులు సుమారు రూ.50వేలతో బోర్ వేసి మోటార్ బిగించడంతో ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా వైస్‌ఎంపిపి మాట్లాడుతూ ఎంపిటిసి పరిధిలోని దేవరోనితండా పంచాయితీలో వేసవి కాలం దృష్ట్యా తండావాసులు నీటికొరతతో తీవ్రంగా ఇబ ్బందులు పడుతున్న విషయాన్ని ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె వెంటనే స్పందించి తమ సొంత నిధులతో బోర్ వేయించి పంపుసెట్ మోటార్ ఏర్పాటు చేయడంతో తండావాసులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావ్ రాకేష్ నాయక్, రమావత్ రాజునాయక్, శంకర్ నాయక్, జాగాటి భాస్కర్; మంగ్యానాయక్, అంజి తదితరులు పాల్గొన్నారు.